02-11-25 Samayam_Layout 1 11/2/2025 5:21 AM Page 1

S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం: 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 27 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 2 నవంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# కాశీబుగ్గలో ఘోరం







## స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట

ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు

9మంది మృతి..పలువురికి గాయాలు

క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స

ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు

**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన

మిగతా 2 లో



### కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

మృతులకు పరిహారం ప్రకటించిన పీఎంఓ

5

### ఘటనపై జగన్ తీవ్ర విచారం

కూటమి ప్రభుత్వ వైఫల్యంగా విమర్శలు

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి



### పాక్‌కు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు

కాంగ్రెస్‌ది ముందు నుంచీ ఇదే ధోరణి

ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

.. వివరాలు 2లో



### 3 నుంచి నిరవధికంగా కాలేజీల బంద్

ఫీజు రియంబర్స్‌మెంట్‌పై యాజమాన్యాల అల్టిమేటం

.. వివరాలు 2లో

### ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

ముంబైకి దారి మళ్లించిన పైలట్

.. వివరాలు 2లో



# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు

పారిశ్రామిక రంగాభివృద్ధికి హైదరాబాద్ చుట్టూ ప్రత్యేక జోన్లు

కొరత లేని నీటి సరఫరా... 24 గంటల విద్యుత్ మా ప్రత్యేకతలు

మెరుగైన రవాణాకు ఓఆర్ఆర్తో పాటు ట్రిపుల్ ఆర్

దేశంలోనే మెరుగైన తెలంగాణ పారిశ్రామిక పెట్టుబడుల విధానం

కెనడా, ఫ్రాన్స్ దేశాల ప్రతినిధి బృందాలతో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** ఆర్థిక సుస్థిరత సాధించే దిశగా నిర్దేశిత కార్యా చరణ ప్రణాళికతో అడుగులు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. పారిశ్రామిక, వాణి జ్య, వ్యాపార రంగాల్లో భారీ పెట్టుబడులను ఆహ్వాని స్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆసక్తి చూపుతున్న బహుళజాతి సంస్థలకు, కంపెనీలకు ప్రత్యేక రాయితీలు, అన్ని రకాల సౌకర్యాలతో ప్రోత్సహి స్తున్నామని తెలి పారు. పెట్టుబడులతో రండి.. భద్రత, భరోసా మాదే'.. అని శనివారం తనను కలిసిన కెనడా, ఫ్రాన్స్ దేశాల

మిగతా 2 లో



2

### కారు షెడ్డుకు పోయింది

బిల్లా రంగాలు ఆటో ఎక్కారు

బోరబండలో రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్

# ప్రధాని మోదీ చాలా మంచివారు

## గుండె ఆపరేషన్లతో కోలుకున్న చిన్నారుల మాట

## ఛత్తీస్‌గఢ్‌లో ప్రధాని మోదీ పర్యటన

నవ రాయ్‌పూర్‌లో సత్యసాయి గుండె ఆసుపత్రి సందర్శన

గుండె ఆపరేషన్లతో కోలుకున్న 2,500 మంది చిన్నారులతో ముఖాముఖి

ప్రధానిని కలవడంపై చిన్నారులు ఆనందం, ఉత్సాహం




2

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఛత్తీస్‌గఢ్ పర్యటనలో భాగంగా నవ రాయ్‌పూర్‌లో భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. 'దిల్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ హాస్పిటల్‌ను ఆయన సందర్శించారు. 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమం కింద ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించుకుని కొత్త జీవితం పొందిన సుమారు 2,500 మంది చిన్నారులతో ప్రధాని ముచ్చటించారు.

# ఆపరేషన్ సిందూర్ 2.0కు సిద్ధంగా ఉన్నాం

## పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది



**భోపాల్ :** అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా

మిగతా 4 లో



# కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

అహనా పెళ్లంట తరహాలో రేవంత్ పాలన

ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు

మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు.

3



03

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం సాగుతున్నా

జాగృతి జనం బాటలో అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు

# పెట్రేగిపోతున్న కామాంధులు

పారిశుధ్య కార్మికురాలిపై అఘాయిత్యం

బాలికపై సామూహిక అత్యాచారం



2

02-11-25 Samayam_Layout 1 11/2/2025 5:21 AM Page 2



# పాక్‌కు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమే-రకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

# కిషన్‌రెడ్డికి క్రికెట్ అంటే తెలుసా

### దేశానికి గౌరవం తెచ్చన ఘనత నాది

### నిజాలు తెలుసుకోకుండా విమర్శలా: అజారుద్దీన్



**హైదరాబాద్ :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని మంత్రి అజారుద్దీన్ ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించుకోలేనని చెప్పుకొచ్చారు.

తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకర్లతో మంత్రి మాట్లాడుతూ.. తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇది ఎవరైనా తెలుసుకోవాలన్నరు. విమర్శలు చేయడం కాదు..నిజాలు కూడా తెలుసుకోవాలన్నారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను టార్గెట్ చేసిందని ఆరోపించారు. మంత్రిగా జూబ్లీహిల్స్‌లో అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధానం చెప్పదల్చుకోలేదని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారుద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అజారుద్దీన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని, భారత్‌కు చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయని.. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మం త్రి పదవి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమాన కరమన్నారు. అజారుద్దీన్ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

### ముంబైకి దారిమళ్లించిన పైలట్

**హైదరాబాద్ :** ఇండిగో విమానాలకు తరచుగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో ఇండిగో విమానంలో బాంబులు ఉన్నట్లు బెదిరింపు మెయిల్స్ రావడం.. ఆ తరువాత అదంతా ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. తాజాగా మరోసారి ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లుగా వచ్చిన మెయిల్ ఆందోళన కలిగిస్తోంది. శనివారం జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో సెక్యూరిటీ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాన్ని ముంబాయి ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులకు సెక్యూరిటీ అధికారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత నెలలో కూడా ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి మంగళూరు బయలుదేరిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు ఉన్న సందేశాలను ప్రయాణికులు గుర్తించి.. సిబ్బందికి తెలియజేశారు. వెంటనే అలర్ట్ అయిన విమానాశ్రయ సిబ్బంది.. విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి పేలుడు పదా ర్థాలు లేవని.. అందంతా ఫేక్ అని నిర్ధారణ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కా గా.. ఇండిగో విమానాలకు పదే పదే ఇలాంటి బెదిరింపులు రావడంపై అధికారులు సీరి యస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు భావిస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తున్న ఆకతాయిలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తరచూ ఇలాంటి సందేశాలతో భయాందోళనకు గురవుతున్నట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 3 నుంచి నిరవధికంగా కాలేజీల బంద్

**హైదరాబాద్,నవంబర్ 1 :** ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులపై ప్రభుత్వం ఆదివారం అంటే 2వతేదీలోగా నిర్ణయం తీసుకోకపోతే.. ఈ నెల 3 నుంచి ప్రైవేటు కాలేజీల నిరవధిక బంద్ పాటిస్తామని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై గత 6 నెలలుగా ప్రభుత్వంతో చర్చలు జరిపి ప్రస్తుతం రూ.1200 కోట్ల ఇవ్వాలని అడిగాం. మిగిలిన బకాయిల చెల్లింపులపై రోడ్ మ్యాప్ రూపొందించాలని కోరాం. కేవలం రూ.300 కోట్లు ఇచ్చారు.. ఇంకా రూ.900 కోట్లు దీపావళికి ఇవ్వాలని అడిగాం. నవంబరు ఒకటి నాటికి పెండింగ్ బకాయిలు మొత్తం ఇవ్వాలని కోరాం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు అందరినీ కలిశాం. అధికారులు మా విజ్ఞప్తిని పెడచెవిన పెట్టారు. మమ్మల్ని ప్రభుత్వం బెదిరింపులకు గురి చేస్తోంది. మా మీద విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వృత్తి విద్యా కాలేజీలు నవంబర్ 3 నుంచి నిరవధిక బంద్ చేస్తున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి.. రేపటిలోగా మంచి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. బంద్ సమయంలో పరీక్షలు వాయిదా వేయాలి. నవంబర్ 6న అన్ని కాలేజీల స్టాఫ్, సిబ్బందితో కలిసి దాదాపు లక్ష మందితో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తాం. నవంబర్ 10 లేదా 11న 10 లక్షల మంది విద్యార్థులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తాం. ఒకటి.. రెండు కాలేజీలకు ఎందుకు బకాయిలు చెల్లించారు. 10శాతం లంచం తీసుకొని ఇచ్చారా. ఆ కాలేజీలపై విచారణ జరపాలి. అత్యంత ఫ్రాడ్ జరిగే దగ్గర విచారణ జరపాలి. ఎమ్మెల్యేలు, అధికారుల ఇళ్ల ముట్టడి చేస్తాం. విద్యార్థులు, తల్లిదండ్రులకు కలిగే అసౌకర్యానికి క్షమాపణ చెబుతున్నాం' అని రమేష్‌బాబు తెలిపారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

మొదటి పేజీ తరువాయి

ప్రతి నిధి బృందాలతో అన్నారు. ఈ రెండు దేశాల ప్రతి నిధులతో సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీ హిల్స్‌లోని నివాసంలో వేర్వేరుగా సమావేశమయ్యారు. మొదట ముఖ్య మంత్రితో హైకమిషనర్ ఆఫ్ కెనడా క్రిస్టోఫర్ కూటర్ బృందం భేటీ అయ్యింది. ఐటీ, ఫార్మా, ఎయిరోస్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందు కు తీసుకెళ్లడంపై చర్చ జరిగింది. ప్రభుత్వం చేపట్టిన ప్రతి ష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనరు వివరిం చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలనికెనడా హైకమిషనర్నుసీఎం కోరారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టు బడులకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కారెన్, కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్, ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, వి ష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం సమావేశ మైంది. హైదరాబాద్లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై వీరు ప్రత్యేకంగా చర్చించారు. నగరం లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృందాన్ని సీఎం కోరారు. హైదరాబాద్లో ఉన్న ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫ్రాన్స్ ప్రతినిధి మౌద్ మిక్వా, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ రెండు దేశాల ప్రతినిధి బందాలతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో



మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పారి శ్రామిక రంగాభివృద్ధికి హైదరాబాద్ చుట్టూ ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యత కలిగిన మానవ వనరులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని, ఆ ప్రయత్నం ఫలిస్తోందని పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగానే తక్కువ వ్యయంతో ఎక్కువ ప్రయోజనం పొందేలా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, మెరుగైన పనితీరు, నైపుణ్యత కలిగిన ఉద్యోగులకు అందిస్తున్నామని వెల్లడించారు. కొరత లేని నీటి సదుపాయం, 24 గంటల విద్యుత్ మా ప్రత్యేకతలని చెప్పుకొచ్చారు. మెరుగైన రవాణా సౌలభ్యానికి ఇప్పటికే ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) తో పాటు విస్తృత ప్రయోజనాలతో 12 జిల్లాలు, 780 గ్రామాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ఆర్)కు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. దేశంలోనే మెరుగైన తెలంగాణ పారిశ్రామిక, పెట్టుబ డుల విధానంతో అన్ని రకాల పరిశ్రమలను ప్రోత్సహి స్తున్నామన్నారు. ప్రపంచంలోనే మేటి నగరంగా హైదరాబాద్ను తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దావోస్, జపాన్, కొరియా దేశాల పర్యటనలతో సరాసరిగా రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదు ర్చుకున్నామని కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధి బృందాల్లోని సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబరు 1 :** ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.



# కారు షెడ్డుకు పోయింది...

### బిల్లా రంగాలు ఆటో ఎక్కారు

### బోరబండలో రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్

**హైదరాబాద్,నవంబర్ 1 :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా అభివృద్ధి తదితర అంశాలతో పాటు బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అజారుద్దీన్ ను మంత్రి చేసి మాట నిలబెట్టుకున్నానని అన్నారు. కారు షెడ్డుకు పోయింది, బిల్లా రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. పీజేఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. ఈ దుష్ట సంస్కృతికి తెర లేపిందే బీఆర్ఎస్ కాదా అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిన కసాయే కెసిఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ రాజేయాలని చూస్తోందని అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ వ్యక్తి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఆలోచించండని సీఎం రేవంత్ అన్నారు. తాడు బొంగరం లేని బీజేపీ ఇక్కడ అభివృద్ధి చేస్తామని అంటోందని ఎద్దేవా చేశారు. బోరబండలో అడిగినోళ్లందరికి రేషన్ కార్డులు ఇచ్చామని.. ఆడబిడ్డలకు ఫ్రీ బస్సు ఇస్తే బీఆర్ఎస్ కు కడుపు మండుతోందని.. ఆడబిడ్డలు పైసా లేకున్నా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. ఐదేళ్లు మహిళా మంత్రి లేదని.. తాము అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలను మంత్రులను చేశామని అన్నారు సీఎం రేవంత్. మాగంటి గోపినాథ్ ఎప్పుడైనా అసెంబ్లీలో ప్రజాసమస్యలు ప్రస్తావించారా అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు.

# పెట్రేగిపోతున్న కామాంధులు

### పారిశుద్యకార్మికురాలిపై అత్యాచారం

### బాలికపై సామూహిక అత్యాచారం



**హైదరాబాద్,నవంబర్ 1 :** అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోని బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడో కామాంధుడు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన ఒకరోజు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రతీరోజు లాగే బాధితురాలు తన విధులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఉన్నట్టుండి ఓ వ్యక్తి ఆమెను బలవంతం చేశాడు. ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై కార్మికురాలిపై రాజు అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దారుణ ఘటనపై బాధిత మహిళ బోరబండ పోలీసులను ఆశ్రయించింది. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు రాజును అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులో రాజు.. పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడు మోడల్ కాలనీలో ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్మెన్‌గా పని చేస్తున్నట్టు సమచారం. ఇదిలావుంటే ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో దారుణం జరిగింది. బాలిక (13)పై సామూహిక అత్యాచార ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు అత్యాచారానికి పాల్పడ్డారు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ బాలుడు వచ్చి 'నీ తమ్ముడు కింద పడిపోయాడు' అని బాలికకు మాయమాటలు చెప్పి ఓ ఇంటి వద్దకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత ఇద్దరు బాలురతో కలిసి ఓ యువకుడు.. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక తల్లిదండ్రులు పని మీద హైదరాబాద్ వెళ్లగా, ఇంట్లో ఉన్న నానమ్మ, తాతయ్య బయటకు వెళ్లారు. బాలిక తల్లి.. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారికోసం గాలిస్తున్నామని అన్నారు.

# వరదల నష్టాన్ని అంచనా వేసి పంపండి

### కలెక్టర్లను ఆదేశించిన సిఎస్



**హైదరాబాద్,నవంబర్ 1 :** ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు ఈ మొంథా తుఫాన్ కు ప్రభావితమయ్యాయని తెలిపారు. జిల్లాలలో జరిగిన పంట నష్టం తో పాటు, రహదారులు, నీటి వనరులు, పశువులు, ప్రాణ నష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ఏవిధమైన సూచనలు లేకుండా 25 నుండి 30 సెంటీమీటర్ల వర్షపాతం ఆకస్మికంగా కురుస్తోందని, ఈ నేపథ్యంలో అత్యవసర సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సి.ఎస్ సూచించారు. తుఫాన్ ప్రభావంతో ఆయా జిల్లాలలో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు, నీటి వనరులకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలు ధ్వంసం అయితే వాటి పునరుద్ధరణకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్టు సీఎస్ తెలిపారు. అదే విధంగా తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు వీలుగా నష్టం వివరాలను సోమవారం వరకు పంపించాల్సిందిగా కోరారు. ఎలాంటి అలసత్యం లేకుండా పునరావాస చర్యలు తీసుకోవాలని కోరారు.

02-11-25 Samayam_Layout 1 11/2/2025 5:21 AM Page 3



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

**అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన**

**ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు**

**మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




**హైదరాబాద్,నవంబర్ 1 :** అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తిరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారన్ని ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారన్ని ÷ర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# అహనా పెళ్ళంట సీన్ బీఆర్ఎస్‌దే

**నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం**

**ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర**

**బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం**

**కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన టీపీసీసీ చీఫ్**



**హైదరాబాద్,నవంబర్ 1 :** అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు.బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్‌ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

**సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం సాగుతున్నా**

**జాగృతి జనం బాటలో అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు**



**కరీంనగర్,నవంబర్ 1 :** జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన జాగృతి జనం బాట పాదయాత్ర జిల్లా పరిధిలోఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని పేర్కొన్నారు. నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. ప్రజల కోసం, సమాజం కోసం నా గొంతు వినిపిస్తూనే ఉంటానని కవిత స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం అన్ని వర్గాల వారినీ కలుపుకొని ముందుకు సాగుతున్నాం. విద్య, వైద్యం వంటి కీలక అంశాలు ఇంకా జనాల మధ్య లోతుగా చేరాల్సి ఉందని కవిత తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడడంలో మాజీ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేసిన ఆమె, ఆర్టీసీ విభాగంలో ఉన్న సమస్యలపై విప్లవాత్మక ఆలోచన అవసరమని సూచించారు. సామాజిక తెలంగాణను సాకారం చేయడం మనందరి బాధ్యతని అన్నారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా రావడానికి మనం అందరం కృషి చేశాం. కానీ కరీంనగర్ జిల్లాలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని వ్యాఖ్యానించారు. పంటనష్టంతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు చనిపోతే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గురుకుల పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో మైనారిటీ సమస్యలను పట్టించుకోవాలి. మైనారిటీ అభివృద్ధికి కనీసం రూ.2,000 కోట్లు కేటాయించాలి. ఎన్నికలు సమీపించాకే మైనారిటీలు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. తన రాజకీయ పరిస్థితిపై స్పందిస్తూ కవిత ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు.. నేను ఫ్రీ బర్డ్‌ని. పర్యావరణ పరిరక్షణను మా జాగృతి ప్రాధాన్యంగా తీసుకుంటుంది. తెలంగాణలో రాజకీయ శూన్యత నెలకొంది, ప్రజల గొంతుకగా మారబోతున్నాం అని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో పంటనష్టం జరిగినా, అక్కడి ఎమ్మెల్యేలు స్పందించలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు కార్మిక చట్టాలపై స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ప్రభుత్వం నిశ్శబ్దంగా వ్యవహరిస్తోందని కవిత పేర్కొన్నారు. తన ఎమ్మెల్సీ పదవీ రాజీనామా అంశంపై మళ్లీ చైర్మన్, స్పీకర్‌లను కలుస్తానని తెలిపారు.

# కేటీఆర్‌వి అహంకాపూరిత వ్యాఖ్యలు

**ఆయనపై ఇసి సుమోటో కేసు పెట్టాలి**

**అక్రమ సంపాదనతో కెటిఆర్‌లో అహం**

**జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా**



**హైదరాబాద్,నవంబర్ 1 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంతో, ఓటర్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేయడం తగదని ఆయన విమర్శించారు. ఓటు కి 5 వేల రూపాయలు అడుక్కోండి అని చెప్పడం అక్షేపణీయం అని వ్యాఖ్యానించిన ఆయన, ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకుని కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు ఆరు వేలు ఇచ్చిన సంస్కృతి కేటీఆర్‌దేనని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అన్నారు. ఇప్పుడు అదే పద్ధతిలో జూబ్లీహిల్స్‌లో ప్రయత్నిస్తున్నారు. కానీ జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన కలిగినవారు. వారు డబ్బు రాజకీయాలకు లోనుకావు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిరిగానే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంగా పనిచేస్తోంది. ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతోనే పథకాలు అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కొత్త ఉద్యోగాల కల్పన.. ఇవన్నీ మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయని తెలిపారు.అంతేకాకుండా, హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వం డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, రోడ్లు, మౌలిక వసతులపై భారీగా ఖర్చు చేస్తోందని వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. బీజేపీ మూడు అంకెలు దాటని వ్యక్తిని అభ్యర్థిగా పెట్టింది. మీరు బీజేపీకి వేసిన ఓటు బీఆర్ఎస్‌కే వెళ్తుంది, బీఆర్ఎస్‌కి వేసిన ఓటు బీజేపీకే వెళ్తుంది. అందుకే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించండని ఆయన పిలుపునిచ్చారు.

# ఓట్లు వేయకుంటే పథకాలు ఆపుతారా

**బెదిరింపు రాజకీయాలు సహించేది లేదు**

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ తలసాని**




**హైదరాబాద్,నవంబర్ 1 :** రేవంత్ రెడ్డి అలవాట్లు అందరికి ఉండవని, ప్రజలను భయపెడితే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయకపోతే పథకాలు ఆగుతాయని అన్నారని.. ప్రజలను రేవంత్ రెడ్డి భయపెడుతున్నారా? అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు ఆగితే పోరాటం ఎలా చేయాలో తమకు తెలుసు అని చెప్పారు. అసెంబ్లీని ఏ విధంగా స్తంభింపచేయాలో కూడా తెలుసు అని అన్నారు. అసెంబ్లీలో మాట్లాడకుండా పనిచేసే ఎమ్మెల్యేలు చాలామంది ఉన్నారని అన్నారు. మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు. ఆయన చివరి వరకు ప్రజల్లో ఉన్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ తొక్కిసలాటలో చనిపోయిన భక్తులకు మాజీ మంత్రి సంతాపం తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా భాష మార్చుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే ఒపీనియన్ పోల్‌కు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. 23 నెలల్లో రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలో ఎక్కడ తిరిగారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 44 వేల కోట్లు హైదరాబాద్ నగరంలో ఖర్చు పెట్టామని.. కాంగ్రెస్ కేవలం రూ. 4,600 కోట్లు మాత్రమే ఉమ్మడి రాష్ట్రంలో ఖర్చు పెట్టిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇళ్ళు అయినా కట్టారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నారా? లేక వేరే దేశంలో ఉన్నారా? అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు, మహిళలకు పింఛన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డిని ఎక్కడ కట్టేయాలని ÷ర్ అయ్యారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత 4 వేల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని నిరూపిస్తే రాజీనామాకు తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ డిమాండ్‌తోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి వచ్చిందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 23 నెలల్లో రేవంత్ రెడ్డి పాలనపై చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎన్టీఆర్‌కు మాగంటి గోపీనాథ్ వీరాభిమాని అని.. ఎన్టీఆర్‌తో కలిసి మాగంటి గోపీనాథ్ తిరిగారని గుర్తు చేశారు. కమ్మ సామాజికవర్గం ఓట్ల కోసం ఎన్టీఆర్ విగ్రహం గురించి మాట్లాడారని చెప్పారు. సన్నబియ్యం, రేషన్ కార్డులు తప్ప సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడటం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అన్నపూర్ణ అంటే కేసీఆర్ కుటుంబం పేరు కాదు కదా.. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరును ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి రెండవ రాజధాని నగరం స్థాయిలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని చెప్పారు. ప్రభుత్వాన్ని సర్కస్ కంపెనీలా నడిపిస్తున్నారని ÷ర్ అయ్యారు. భయంతోనే అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారని దుయ్యబట్టారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో రూ. 4 వేల కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో సీఎం చూపించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ అభయహస్తం కాదు...భస్మాసుర హస్తం

**జూబ్లీహిల్స్ ప్రచారంలో ఎంపి రఘునందన్**

**హైదరాబాద్,నవంబర్ 1 :** అభయ హస్తం మేనిఫెస్టోలో ప్రజా దర్బార్ ను నిర్వహిస్తాం అన్నారు.. ప్రజా దర్బార్ నిర్వహించడానికే కాంగ్రెస్ కు చేతకాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతి రూ. లక్ష కోట్లు కక్కిస్తాం అన్నారు..? ప్రజలకు పంచుతాం అన్నారు..? ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించిన మొత్తం డబ్బు ఎంతో..? ముఖ్యమంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో 111 వెనక లక్షల కోట్ల కుంభకోణం అన్నారు.. అది ఏమైందో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ 30 శాతం కమిషన్ సర్కార్ అన్నారు. ప్రస్తుతం ఎంత కమిషన్ నడుస్తుంది ముఖ్యమంత్రి చెప్పాలి? అని నిలదీశారు. కాంగ్రెస్ అభయ హస్తం కాదు.. ఆది భస్మాసుర హస్తమని జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మానిఫెస్టోలో మొదటి పేజీనే అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రం ఒక్క నియోజక వర్గంలో గంటేడు జాగా స్మశాన వాటిక కు ఇవ్వలేదన్నారు. కానీ షేక్ పేట్‌లో కబ్రస్థాన్‌కు ఆగమేఘాల మీద లాండ్ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని కబ్రస్థాన్ లో పెట్టేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.. కంటోన్మెంట్ అభివృద్ధికి రూ.4 వేల కోట్లు ఇచ్చారని ముఖ్యమంత్రి చెబుతున్నారని చెప్పారు.. అవి ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎంఐఎం ఎవరి కోసం ప్రచారం చేస్తుంది.. గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆపరేషన్ సిందూర్2.0కు సిద్ధంగా ఉన్నాం



మొదటి పేజీ తరువాయి

ఉన్నాయి. త్రివిధ దళాధిపతులు సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు. సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు. భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

# పివోకెలో మానవ హక్కుల ఉల్లంఘన

### ప్రజల తిరుగుబాటుపై అణచివేత చర్యలు

### అంతర్జాతీయ వేదికై పాక్‌ను దునుమాడిన భారత్

**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ వేదికగా పాకిస్థాన్ కు మరోసారి భంగపాటు ఎదురైంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజల బహిరంగ తిరుగుబాటును అక్కడి దళాలు అణచివేస్తున్నాయని, అక్కడ జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనను వెంటనే ఆపాలని భారత్ డిమాండ్ చేసింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో చర్చ సందర్భంగా మన దౌత్యవేత్త భవిక మంగళానందన్ మాట్లాడుతూ.. పాక్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పీవోకేలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతున్నాయన్నారు. వీటిని వెంటనే ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. 'ఆ ప్రాంతంలోని ప్రజలు ప్రాథమిక హక్కు, స్వేచ్ఛ కోసం చేస్తున్న తిరుగుబాటును ఆ దేశ దళాలు అణచివేస్తున్నాయి. ఈ క్రమంలో అనేకమంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు' అని ఆమె పేర్కొన్నారు. ఐరాసలో జరిగే చర్చల్లో భారత్‌పై నిందలు మోపేందుకు ఆ దేశ దౌత్యవేత్తలు చేస్తున్న ప్రయత్నాలను ఆమె తప్పుబట్టారు. పాక్ ద్వంద్వవైఖరి, కపటత్వంపై సమయం వెచ్చించడం, దృష్టిపెట్టాల్సిన అవసరం లేదన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యంపై పాక్ చేస్తున్న ఆరోపణలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. వారి ఆరోపణలు, అబద్ధాలు వాస్తవాలను మార్చలేవని భవిక అన్నారు. ఇటీవల కశ్మీరీ ప్రజలు ఎన్నికల్లో పాల్గొన్న విషయాన్ని ఆమె ఇక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా ఆ దేశ సామాజిక, ఆర్థిక పురోగతి గురించి అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని మంగళానందన్ పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో మానవ హక్కుల పరిరక్షణకు భారత్ తీసుకుంటున్న చర్యలను ఆమె ఎత్తి చూపారు.

# 3నుంచి మెట్రో వేళల్లో మార్పులు

**హైదరాబాద్, నవంబర్ 1 :** ఈ నెల 3 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్ని టెర్మినల్స్‌లో అన్ని రోజుల్లో ప్రయాణ సదుపాయం ఉంటుందని మెట్రో రైలు యాజమాన్యం తెలిపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న మెట్రో రైలు వేళలు గమనిస్తే.. సోమవారం నుంచి శుక్రవారం: ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11.45 వరకు., శనివారం: ఉదయం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు., ఆదివారం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు. సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

# ప్రధాని మోదీ చాలా మంచివారు

### గుండె ఆపరేషన్లతో కోలుకున్న చిన్నారుల మాట

### ఛత్తీస్‌గఢ్‌లో ప్రధాని మోదీ పర్యటన

### నవ రాయ్‌పూర్‌లో సత్యసాయి గుండె ఆసుపత్రి సందర్శన

### గుండె ఆపరేషన్లతో కోలుకున్న 2,500 మంది చిన్నారులతో ముఖాముఖి

### ప్రధానిని కలవడంపై చిన్నారులు ఆనందం, ఉత్సాహం



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఛత్తీస్‌గఢ్ పర్యటనలో భాగంగా నవ రాయ్‌పూర్‌లో భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. 'దిల్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి సంజీవని చైల్డ్ హార్ట్ హాస్పిటల్‌ను ఆయన సందర్శించారు. 'గిఫ్ట్ ఆఫ్ లైఫ్' కార్యక్రమం కింద ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించుకుని కొత్త జీవితం పొందిన సుమారు 2,500 మంది చిన్నారులతో ప్రధాని ముచ్చటించారు. ఈ సందర్భంగా చిన్నారుల కేరింతలు, నవ్వులతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. ప్రధాని మోదీ వారి వద్దకు వెళ్లి చదువు, ఆరోగ్యం, భవిష్యత్ లక్ష్యాల గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయనతో మాట్లాడిన చిన్నారులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. "ప్రధాని మోదీని కలవడం నాకు చాలా సంతోషంగా అనిపించింది" అని వారణాసికి చెందిన కృష్ణ విశ్వకర్మ ఆనందంగా చెప్పాడు. "మోదీ గారు నా పేరు అడిగి, దాన్ని మళ్లీ పలికారు. ఏ క్లాస్ చదువుతున్నావని కూడా అడిగారు. ఆ క్షణాన్ని ఎప్పటికీ మర్చిపోలేను" అని ఆయుషి సూర్యవంశి అనే బాలిక గుర్తుచేసుకుంది. "ఆయన చాలా మంచివారు" అని యాషిక అనే చిన్నారి ఉత్సాహంగా చెప్పింది. 2017లో ఆపరేషన్ చేయించుకున్న కావ్య మిశ్రా మాట్లాడుతూ, "ప్రధానిని కలవడం నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది" అని తెలిపింది. వేలాది మంది చిన్నారులకు ఉచితంగా గుండె సంబంధిత చికిత్స అందిస్తూ పునర్జన్మ ప్రసాదిస్తున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని, వైద్యులను, నర్సులను ప్రధాని మనస్ఫూర్తిగా అభినందించారు. వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన 'శాంతి శిఖర్' ఆధ్యాత్మిక కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం, నవ రాయ్‌పూర్‌లోని నూతన ఛత్తీస్‌గఢ్ శాసనసభ భవనంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ భవనాన్ని సౌరశక్తి, వర్షపు నీటి సంరక్షణ వంటి పర్యావరణ హితమైన పద్ధతులతో నిర్మించారు. అంతకుముందు, రాష్ట్ర రజతోత్సవ వేడుకల సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిదని అన్నారు. "మన గిరిజన సమాజం తరతరాలుగా ప్రజాస్వామ్య సంప్రదాయాలను నిలబెట్టింది. బస్తర్‌లోని మురియా దర్బార్ సంస్కృతి దీనికి నిదర్శనం. ఈ సంప్రదాయానికి కొత్త విధానసభలో చోటు కల్పించడం సంతోషంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు.

# ఎన్డీయేవి విభజన రాజకీయాలు

### సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లింపు... ఎన్నికల ప్రచారంలో ప్రియాంక విమర్శలు



**పాట్నా :** ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కారు విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోవడంతోనే.. ఓట్ల చోరీకి పాల్పడుతోందని భాజపాపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బిహార్ ఎంతో దోహదపడిందని, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయిందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీలను భాజపా నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ.. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు లేదని, ప్రతిదీ దిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్దఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భాజపా కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ.. ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

# శబరిమల ఆలయంలో బంగారం దొంగతనం

### మాజీ ఇవోను అరెస్ట్ చేసిన క్రమ్ బ్రాంచ్ పోలీసులు

**తిరువనంతపురం :** శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో బంగారం తాపడం పేరుతో జరిగిన మోసం కేసులో అధికారులు మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుధీశ్ కుమార్‌ను శనివారం అరెస్టు చేశారు. 2019లో శబరిమల ఈవోగా సుధీశ్ బాధ్యతలు నిర్వర్తించారు. తిరువనంతపురంలో క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేపట్టి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అయ్యప్ప స్వామి వద్ద ఉన్న ద్వారపాలకుల విగ్రహాల సమాచారాన్ని దాచిపెట్టినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. బంగారు తాపడం ఉన్న ద్వారపాలకుల విగ్రహాలను.. కాపర్ షీట్లుగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించినట్లు మాజీ ఈవోపై ఆరోపణలు ఉన్నాయి. ద్వారపాలకుల విగ్రహాల తాపడం కోసం వాటిని ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టికి అందజేశారు. వాస్తవానికి ఆ విగ్రహాలకు 1998లో గోల్డ్ ప్లేటింగ్ జరిగింది. అయితే మళ్లీ 2019లో ఆ విగ్రహాలను ఈవోగా ఉన్న సుధీశ్ వాటిని ఉన్నికృష్ణన్‌కు అందజేశారు. ఆ విగ్రహాలను రాగితో ప్లేటింగ్ చేసి ఉన్నట్లు చూపించి, వాటిని ఉన్న బంగారాన్ని మాజీ ఈవో తీసుకెళ్లినట్లు ఈ కేసులో ఆరోపణలు వచ్చాయి. శబరిమల మాజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బీ మురారి బాబును కూడా ఈ కేసులో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మాజీ ఈవో కుమార్‌ను జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు.

# మాపై దుష్ప్రచారంలో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ


### గందరగోళం సృష్టించేందుకే సీఎం వ్యాఖ్యల వక్రీకరణ

### ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగలేదు... ఆగదు కూడా

### ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఈ డైవర్షన్ డ్రామా

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్, నవంబర్ 1 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెజార్టీని పెంచుకునేందుకు కాంగ్రెస్ పని చేస్తుంటే... బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం మాపై తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పోటీ పడుతున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డిగూడలోని శాలివాహన నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమ స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్, బీజేపీ అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఇప్పుడు కొత్త డైవర్షన్ డ్రామాకు తెరదీశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తమకు అనుకూలంగా వక్రీకరించుకొని మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మా ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ఏ ఒక్క ప్రధాన సంక్షేమ పథకాన్ని రద్దు చేయలేదని, ఆపలేదన్నారు. అలాంటి ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారు యుద్ధం చేసి గెలిచిన చక్రవర్తిలా ఫీల్ అవుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉ




ందన్నారు. నేను రాజు కాదు అని ప్రజల సొమ్ముకు ధర్మకర్త మాత్రమే అని ఇప్పటికే ఎన్నోసార్లు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, ఈ విషయంలో మా చిత్తశుద్ధిని శంకించే అర్హత బీఆర్ఎస్ కు గానీ బీజేపీకి గానీ లేదన్నారు. ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ అన్యాయం జరగదని, జరగనివ్వమన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించే ముందు, పేదలకు పునరావాసం కల్పించాకే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో అధికారుల అత్యుత్సాహాన్ని సహించమన్నారు. ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించి, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని కోరారు. ప్రతిపక్షాల జూటా మాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా ముందుకెళుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన మాదిగ దండోరా, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, టి.ఎం.ఆర్.పి.ఎస్, ఉస్మానియా యూనివర్సిటీ టీజీఆర్ఎస్ఏ తదితర 9 దళిత సంఘాల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథ్, ఎమ్మెల్యేలు విజయ రామరావు, మక్కన్ సింగ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజీ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.



# కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి


**న్యూఢిల్లీ :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ. 50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, తొక్కిసలాటలో పలువురు గాయపడటం, వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.



# టెక్నాలజీతో మొంథాపై విజయం

మొదటి పేజీ తరువాయి

మనకు ఒక అవకాశం. ఈసారి తుపాన్ నష్టాన్ని తగ్గించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ప్రజల తరఫున ధన్యవాదాలు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తుందనడానికి ఈ విజయమే నిదర్శనం. ఈ అనుభవాన్ని భవిష్యత్తులో విపత్తుల నిర్వహణ కోసం ఒక మాన్యువల్‌గా రూపొందిద్దాం" అని పిలుపునిచ్చారు.



**టెక్నాలజీతో నష్ట నివారణ**

తుపాన్ల సమయంలో టెక్నాలజీ వినియోగంపై చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) మోడల్స్, 'అవేర్ 2.0' వ్యవస్థ ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాం. మానిటరింగ్, అలెర్ట్, రెస్క్యూ, పునరావాసం, సాధారణ పరిస్థితుల పునరుద్ధరణ అనే ఐదు సూత్రాల ఫార్ములాతో నష్టాన్ని తగ్గించగలిగాం. రియల్ టైమ్‌లో హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేశాం" అని వివరించారు. సమర్థ నీటి నిర్వహణతో రాయలసీమలో కరువును జయించినట్లే, టెక్నాలజీతో కోస్తాంధ్ర తుఫాన్ల ప్రభావాన్ని తగ్గిస్తున్నామని అన్నారు.

**క్షేత్రస్థాయిలో సమష్టి కృషి**

తుపాన్ సమయంలో చేపట్టిన సహాయక చర్యలను ముఖ్యమంత్రి కొనియాడారు. "డ్రోన్ల సహాయంతో ఎంతో మంది ప్రాణాలను కాపాడాం. పర్చూరు వాగులో చిక్కుకున్న షేక్ మున్నాను, ఒక ప్రార్థనా మందిరంలో ఉన్న 15 మందిని రక్షించిన విషయాన్ని గుర్తుచేశారు. ముందస్తుగానే 602 డ్రోన్లను సిద్ధం చేశామని, కాలువల్లో పూడిక తీయడం వల్ల భారీ వర్షాలకు కూడా వరద ముప్పు తగ్గిందని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు సీఎస్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అంతా కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది" అని తెలిపారు.

**త్వరలో గ్రామ స్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థ**

త్వరలోనే రాజధాని నుంచే నేరుగా గ్రామ స్థాయి వరకు హెచ్చరికలు పంపే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రులు అనిత, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాశ్, డోలా బాలవీరాంజనేయ స్వామి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ ఓ పెద్ద ఫేక్ పార్టీ

### వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**సత్యసాయి :** వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పార్టీకి ఏమీ దొరకటం లేదని.. వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా చేశారు. శనివారం సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారని ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. సాక్షిలో గుండెపోటు అని వస్తే తానూ నమ్మేశానని.. తానెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయని స్పష్టం చేశారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్‌ని దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగేశారని... ఆధారాలు చెరిపేశారని విమర్శించారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారని మండిపడ్డారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యామని చెప్పుకొచ్చారు. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారని విమర్శించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా..? అసలు వారికి పార్టీగా ఉ ఒడే అర్హత ఉందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని స్పష్టం చేశారు. రాయలసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశానని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు.

అందుకే నక్సల్స్ అలిపిరిలో తనపై క్లైమోర్‌మైన్స్ పేల్చారని చెప్పుకొచ్చారు. నేరస్తులే రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ అండతో నేరాలు చేస్తూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరదీశారని ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారని తెలిపారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా..? అని ఆగ్రహించారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉందని... ఓ ఛానల్ కూడా ఉందని... కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి తమకు ఛానల్ లేదని, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపైనా కేంద్ర ప్రభుత్వానికి కూడా ఓ లేఖ రాస్తానని చెప్పుకొచ్చారు. పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మరో ఘటనలో కమ్మ కాపు మధ్య కుల విద్వేషాలు రగిల్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వాళ్లు నిద్రలేస్తే చాలు దుష్ప్రచారానికి తెగబడుతూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి రోజూ తమ ప్రభుత్వంపై బురద వేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇక ఏమాత్రం ఉ పేక్షించబోనని... అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయని... అన్నిటినీ బయటపెడతామని హెచ్చరించారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో జగన్ అండ్ కో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాశీబుగ్గ మృతుల కుటుంబాకు లోకేశ్ పరామర్శ

### ఒక్కో కుటుంబానికి 15లక్షల పరిహారం ప్రకటన

### క్షతగాత్రులకు 3లక్షల చొప్పన అందిస్తామని హామీ



**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున సాయం అందిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. క్షతగాత్రులకు రూ.3 లక్షల చొప్పున సాయం చేస్తామని ప్రకటించారు. కాశీబుగ్గలోని ఘటనా స్థలితో పాటు, పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంతో ఉదారతతో 94 ఏళ్ల వృద్ధుడు సొంత ఖర్చుతో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. ఇంత మంది భక్తులు వస్తారని ఎవరూ ఊహించలేదు. బారికేడ్లు ఏర్పాటు చేసినా రద్దీ కారణంగా సరిపోలేదన్నారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి, ఎమ్మెల్యే, అధికారులను అప్రమత్తం చేశాం. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం అని అన్నారు. తొక్కిసలాట ఘటనపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ప్రజలకు దేవుడిని దగ్గర చేయాలనే సదుద్దేశంతో ఈ ఆలయం నిర్మించారు. తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకులు, సిబ్బందిని ప్రశ్నిస్తాం అని అన్నారు. పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 16 మందికి ప్రాణాపాయం లేదు. తీవ్రగాయాలైన వారికి మెరుగైన చికిత్స అందిస్తాం అని లోకేశ్ తెలిపారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సోమవారం నుంచి ధాన్యం కొనుగోళ్లు

మొదటి పేజీ తరువాయి

ఈ వాట్సాప్ నంబర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. 2025 నుంచి 2026 వరకు ఖరీఫ్‌లో 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీవ్యాప్తంగా 3,013 రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా 2,061 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 24 గంటల నుంచి 48 గంటల్లోపే... రైతుల ఖాతాల్లోకి ధాన్యం సొమ్ము జమయ్యేలా చర్యలు చేపట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.



# కాశీబుగ్గలో ఘోరం

మొదటి పేజీ తరువాయి

ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో

పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉ న్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాననని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.





## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

### తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి

**అమరావతి :** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కార్తీక మాసంలోని ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను.. ఈ విషాదకర ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం.. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశర చేసింది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చారు. ఇక, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి.. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతో పాటు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.

## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, తొక్కిసలాటలో పలువురు గాయపడటం, వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

## ఘటనపై జగన్ తీవ్ర విచారం

**అమరావతి :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విచారకరం.. మీడియాలో సమాచారం మేరకు 10 మంది వరకు మరణించారని తెలుస్తోంది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలి.. సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మా పార్టీకి చెందిన నాయకులను ఆదేశించాను.. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మరణించారు.. అలాగే, సింహాచలంలో జరిగిన దుర్ఘటనలో మరో ఏడుగురు మరణించారు.. ఇప్పుడు కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట కారణంగా ఇప్పటి వరకూ 10 మంది మరణించారని మీడియా ద్వారా సమాచారం వస్తోంది అని జగన్ అన్నారు. ఇక, ఈ 18 నెలల కాలంలో వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నది అర్థం అవుతోంది అని మాజీ సీఎం జగన్ పేర్కొన్నారు. పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ భక్తుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు.. చంద్రబాబు అసమర్థ పాలనకు నిదర్శనం ఇది అని విమర్శించారు. ఇకనైనా కళ్లుతెరిచి తప్పులను సరిదిద్దుకోవాలని తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్.



**కడెం నవంబర్01( సమయం న్యూస్).:** కడెం మండలం లక్ష్మీసాగర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారీ కుటుంబాలను పరామర్శిన్చి అంతిమ యాత్రలో పాల్గొన్నా

- జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు,
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్.



**వరంగల్ నవంబర్ 1. (సమయం న్యూస్) :** పర్వతగిరి మండలం మాల్యా తండ గ్రామం పంచరాయి తండాలో నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబలను పరమర్షించి అంతిమయాత్రలో పాల్గొన్న జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మట్లాడుతు చనిపోయిన వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా పార్టీ పరంగా ప్రభుత్వం పరంగా వారిని ఆదుకుంటామని, కుటుంబానికి వారి పిల్లల చదువుల కోసం ఎమ్మెల్యే గారితో మాట్లాడి స్కూల్లో గాని కాలెజీల్లో గాని చేర్పించి వారిని ఆదుకుంటామని, ప్రజా ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పధకాలను వారికి అంది స్తామని తెలిపారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు దేవేందర్ రావు గారు మాట్లాడుతూ నిన్న మృతి చెందిన కుటుంబానికి ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండి వారి కష్టసు ఖాల్లో పాలుపంచుకుంటానని వారి కుటుంబానికి ప్రభుత్వపరంగ, పార్టీ పరంగ ఆదుకుంటామని, కుటుంబానికి5 లక్షల రూపాయలు వచ్చేలా మేము కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భాస్కర్, మూడెత్తుల తండా మాజీసర్పంచ్ లక్పతి, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల నాయకులు నరెడ్ల సంతోష్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రావుల రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భూక్య శ్రీనివాస్ ,మాల్యా తండా గ్రామ నాయకులు రవి, సోమ మరియు ఇతర గ్రామ మండల ముఖ్య నాయకులు అంతిమయాత్రలు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు.



**వరంగల్ నవంబర్ 1. (సమయం న్యూస్) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం, నవంబర్ 1:మానవ జీవితంలో అత్యంత శుభమైన ఘట్టం అయిన వివాహ బంధంలో ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు ఆత్మీయుల వివాహ వేడుకల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు వారి ధర్మపత్ని శ్రీమతి నాయిని నీలిమారెడ్డి గారు మూడుముళ్ల బంధంతో కొత్త జీవితాన్ని ప్రారంభించిన నవ దంపతులకు ఎమ్మెల్యే దంపతులు నిండు మనసుతో ఆశీర్వదిస్తూ, సుఖసంతోషాలతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తు దీవించారు. ఈ వేడుకల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు గారు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, సన్నిహితులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి సేవ సమితి కొడంగల్ వారి ఆధ్వర్యంలో

## మధ్యాహ్నం భోజనం కోసం విద్యార్థులకు ప్లేట్ లను అందించిన సీఐ శ్రీధర్ రెడ్డి,ఎస్సై సత్యనారాయణ



**కొడంగల్ మున్సిపల్(మం)నవంబర్,1-11(సమయం న్యూస్) :** శ్రీ సత్య సాయి సేవా సమితి వికారాబాద్ జిల్లా కొడంగల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ప్లేట్ లను అందించినట్లు సేవా సమితి సభ్యులు శ్రీనివాస్, దశరథ్ తెలిపారు. కొడంగల్ పట్టణంలోని శ్రీ బాలాజీ కేజీ, యంపిపీఎస్ హరిజన్ చేరి పాఠశాలల్లో సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై సత్యనారాయణ చేతుల మీదుగా అందించారు. అదే విధంగా కొడంగల్ నియోజకవర్గంలోని నీటూరు యంపిపీఎస్ లో 157, హస్నాబాద్ పీపీఎస్హెచ్ లో 41, టేకుల్ కోడ్ యంపిపీఎస్ లో 61, పాటిమిది పల్లి యంపిపీఎస్ లో 42, అన్నారం యంపిపీఎస్లో 91, ఉడిమేశ్వరం యంపిపీఎస్లో 60, అంగడి రాయచూర్ ఉర్దూ మీడియంలో 35, ధర్మా పూర్ యంపిపీఎస్లో 8, ఐనన్ పల్లి యంపిపీఎస్లో 24, సంగాయి పల్లి యంపిపీఎస్లో 20, కొడంగల్ యంపిపీ ఎస్ హెచ్ లో 68, రంగాపూర్ సత్య సాయి కేంద్రంలో 126 ప్లేట్ లను మొత్తం 1000 అందించినట్లు తెలిపారు.

# జూబ్లీహిల్స్ లో గెలిచేది ఆ పార్టీనే

- ముందంజలో అధికార కాంగ్రెస్
- బిజెపి ఉన్నట్లు సర్వే నిర్ణయం






**జూబ్లీహిల్స్ నవంబర్ 1 సమయం న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ రాజకీయాలలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కీలకంగా మారింది. మూడు పార్టీలకూ అగ్నిపరీక్ష పెడుతోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి, భారతీ-య జనతా పార్టీ.. ఈ నియోజకవర్గంపై కన్నేశాయి. దీన్ని హస్తగతం చేసుకోవడానికి పోటీ పడుతున్నాయి. పోలింగ్ గడువు సమీపిస్తోన్న కొద్దీ ప్రచార వేడి పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారంటే.. ఈ ఎన్నికను ఆ పార్టీ ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందో అర్థం చేసుకోవచ్చు.బీఆర్ఎస్ శాసన సభ్యుడు మాగంటి గోపీనాథ్ కన్నుమూత వల్ల ఈ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అవసరమైన విషయం తెలిసిందే. ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరుగనుంది. 14వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఇప్పటికే నామినేషన్ల పర్వం మొత్తం ముగిసింది. ఆయా పార్టీలన్నీ ప్రచార బరిలో దిగాయి. సిట్టింగ్ బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్నారు. ఈ పరిస్థితుల మధ్య లోక్ పోల్ సంస్థ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించింది. ఓటర్ల మనోగతాన్ని అడిగి తెలుసుకుంది. 3,100 మంది ఓటర్ల అభిప్రాయాలను సేకరించింది లోక్ పోల్. ఇక్కడ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని కనపర్చుతోంది. ఈ నియోజకవర్గంలో 44 శాతం మంది ఓటర్లు కాంగ్రెస్ కు అనుకూల ంగా ఉన్నారు. బీఆర్ఎస్- 38, బీజేపీ- 15 శాతం ఓటర్ల మద్దతు కనిపించింది. ఇతరులు మూడు శాతం మేర ప్రభావం చూపనున్నారు .బీఆర్ఎస్- కాంగ్రెస్ మధ్య ఆరు శాతం తేడా ఉండటం గమనార్హం. దీన్ని బట్టి చూస్తే.. ఈ రెండు పార్టీల మధ్య హోరాహోరీ పోరు తప్పకపోవచ్చు. కాంగ్రెస్ కు ఏఐఎంఐఎం మద్దతు ప్రకటించడం టర్నింగ్ పాయింట్ గా పేర్కొంది. నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎంఐఎం మెజారిటీ మద్దతుదారులు, ఆ పార్టీ ఓటుబ్యాంక్.. కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతారని లోక్ పోల్ అంచనావేసింది. కాంగ్రెస్ కు ఆధిక్యత ఇచ్చిన ఆరు శాతం ఓటర్లల్లో ఎక్కువమంది ముస్లింలే ఉన్నారని పేర్కొంది.బీఆర్ఎస్ లో ప్రారంభంలో ఉన్న దూకుడు ఇక్కడ కనిపించట్లేదని, క్రమంగా వెనుకపడుతోందని లోక్ పోల్ అభిప్రాయపడింది. మాగంటి సునీత గెలుపు కోసం కేటీఆర్ తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ..కిందిస్థాయి క్యాడర్ లో ఆ జోష్ కనిపించట్లేదు. మహిళా ఓటర్లను ఆకట్టుకోవడంలో బీఆర్ఎస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రచారం సానుభూతి కోణం చుట్టూ తిరుగుతోండటం కూడా మైనస్ గా మారింది. హిందూ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని బీజేపీ తన ప్రచారాన్ని కొనసాగిస్తోంది. బీఆర్ఎస్ సాంప్రదాయ ఓటు బ్యాంకును కొంతమేర చీల్చే అవకాశం ఉందని తెలుస్తోంది .తెలుస్తోంది. ఏది ఏమైనా అభ్యర్థుల నాడి మాత్రం ఓటర్ చేతిలోనే ఉంది.

# ఐదంతస్తుల భవనాన్ని కూల్చేసిన హైడ్రా.

- తప్పుడు డాక్యుమెంట్లు సృష్టికరణ.




**శేరిలింగంపల్లి నవంబరు 1 సమయం న్యూస్ ప్రతినిధి.**

మియాపూర్లో నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనాన్ని శనివారం ఉదయం హైడ్రా కూల్చేసింది. ప్రభుత్వ భూమిని ఆక్రమించి, సర్వే నెంబర్లు మార్చిన ఒక నిర్మాణ సంస్థ భారీ అపార్టమెంటును నిర్మిస్తోంది. ఈ నిర్మాణంపై స్థానికులు హైడ్రాకు అనేక ఫిర్యాదులు చేశారు. సర్వే నెంబరును మార్చేసిన సంస్థ అపార్టమెంట్లు కట్టడమే కాకుండా అనేకమందికి అమ్మేసింది. ఇదే విషయాన్ని స్థానికులు హైడ్రాకు ఫిర్యాదుచేశారు. ఫిర్యాదులను పరిశీలించిన హైడ్రా నిజమే అని నిర్ధారణ చేసుకుని రంగంలోకి దిగింది. నిర్మాణం దగ్గరకు చేరుకున్న హైడ్రా అధికారులు యాజమాన్యంతో మాట్లాడారు. స్థలానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు తీసుకురావాలని సూచించారు. యాజమాన్యం తరపున కొందరు వచ్చి డాక్యుమెంట్లను చూపించారు. హెచ్ఎండీఏ ప్రకారం మియాపూర్లో 100 సర్వే నెంబర్ మాత్రమే ఉండగా డాక్యుమెంట్లలో 100/ 307, 308 సర్వేనెంబర్లున్నట్లుగా నమోదయ్యింది. దీంతో అనుమానం వచ్చిన అధికా రులు రెవిన్యు శాఖ అధికారులతో మాట్లాడితే 100 సర్వే నెంబర్లో 307, 308 అన్ననెంబర్లే లేవని క్లారిటి ఇచ్చారు. దాంతో డాక్యుమెంట్లను సంస్థ యాజమాన్యం తప్పుగా మార్చేసిందని అర్థమైంది. తప్పుడు డాక్యుమెం ట్లతోనే యాజమాన్యం అపార్టమెంట్లను కట్టేస్తు కొందరికి అమ్మేసింది కూడా. విషయం పూర్తిగా అర్థమైన హైడ్రా అధికారులు వెంటనే నిర్మాణాన్ని నిలిపివేయటమే కాకుండా కూల్చివేతలు మొదలుపెట్టేశారు. ప్రభుత్వ స్థలంలో తప్పుడు డాక్యుమెంట్లతో యాజమాన్యం అపార్టమెంట్ కడుతున్నట్లు హైడ్రా ప్రకటించింది. అందుకనే భవనాన్ని కూల్చేస్తున్నట్లు చెప్పింది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్తగా హైడ్రా అధికారులు భారీగా పోలీసులను మోహరించారు.

## రైతుల కుటుంబాన్ని పరామర్శించి వారి అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**వరంగల్ నవంబర్ 1. (సమయం న్యూస్) :** పర్వతగిరి మండలం ఏనుగల్లు మాల్యాతండా పరిధిలోని పంచారాయి తండాకు చెందిన రైతులు బానోత్ హల్య బానోతు రాములు గారు నిన్న వారి మొక్కజొన్న పంటను వరంగల్ ఎనుముల మార్కెట్ కు తరలిస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు లోడ్ కూలిపోయి అక్కడికక్కడే మృతిచెందగా నేడు వారి గ్రామానికి చేరుకొని వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపిన అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గారితో సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు%మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు , మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్ చౌటపల్లి మాజీ సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు , ఎస్టి సెల్ మండల అధ్యక్షులు భూక్యా రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు మసాని వెంకట్,సోషల్ మీడియా నాయకులు దబ్బేట నరేష్,రంజిత్ బానోత్ తిరుపతి, భూక్యా వెంకన్న,మండల గ్రామ నాయకులు ఉన్నారు.

## జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.



**వికారాబాద్, నవంబర్,1(సమయం న్యూస్) :** శనివారం వికారాబాద్ జిల్లా ధారూర్ జాతర కు సంబంధించి ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...దారూర్ జాతర నవంబర్ 11 నుండి 16 వరకు జరుగుతుందన్నారు. జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని దానికి అనుగుణంగా సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. 24 గంటలు సంబంధిత శాఖలు అధికారులు విధుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతర సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. త్రాగు నీటి, విద్యుత్తు, సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. జాతరకు చాలా మంది ముఖ్యులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీస్ బందోబస్తుకు సిబ్బందిని సమకూర్చాలని అధికారులకు సూచించారు. జాతరలో సంబంధిత సౌకర్యాలను సూచించే విధంగా బోర్డు లను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, పంచాయతీరాజ్ ఉమేష్, ఎంపీడీవో నరసింహులు, జాతర నిర్వాహక కార్యవర్గ సభ్యులు సంజయ్ కుమార్, డి.రాజు, కె.మార్క్, ఎం.శైలాస్ లతో పాటు పోలీస్, అబ్కారీ, ఆరోగ్య, అగ్నిమాపక, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

1-11-25 Samayam_Layout 1 11/1/2025 9:41 PM Page 7



# మధిర లోతట్టు ప్రాంతాల వరద ముంపు శాశ్వత పరిష్కారానికి చర్యలు

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, నవంబర్1 ( సమయం న్యూస్ ) :** వర్ష ప్రభావంతో వరద చేరే లోతట్టు ప్రాంతాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు మధిర పట్టణం మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వర్షం కురిసినప్పుడు జలమయం అయ్యే కాలనీలు, వరద ఇబ్బంది పడే లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. మధిర మున్సిపాలిటీలోని హనుమాన్ నగర్, ముస్లిం కాలనీ లను క్షేత్రస్థాయిలో కాలినడకన తిరుగుతూ వరద ప్రభావ పరిస్థితులను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల వరద ముంపుకు శాశ్వతంగా సమస్యలు పరిష్కారానికి టౌన్ మ్యాప్ లను పరిశీలిస్తూ అధికారులకు అదేశాలు ఇచ్చారు. స్థానిక ప్రజలతో కలెక్టర్ మాట్లాడి, వర్షం తో జరిగే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్టామ్ వాటర్ డ్రెయిన్లు, రోడ్డు వెడల్పు పెంచాలని ప్రజలందరూ దీనికి సహకరిస్తే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్ ఆర్%బీ, మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులు, శానిటేషన్, వరద లోతట్టు ప్రాంతాల పరిరక్షణ పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధిర పెద్ద చెరువు బ్యాక్ వాటర్ ప్రభావం వలన లోతట్టు ప్రాంతాల వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్ కు తరలించాలని, రహదారుల వెంట చెత్త కనిపించడానికి వీల్లేదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మధిర పెద్ద చెరువు ట్యాంకుల ఏర్పాటు, పటిష్ట కాల్వర్టర్ల నిర్మాణం స్టామ్ వాటర్ సైడ్ డ్రైన్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరద నీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజీ ప్రణాళిక లను సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిఇ నాగబ్రహ్మం, ఆర్%బీ డిఇ శంకర్, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ పథకాల విజేత జీవాంజి దీప్తి" ని అభినందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**వరంగల్ నవంబర్ 1. (సమయం న్యూస్) :** ఇటీవల ఆస్ట్రేలియా బ్రిస్బేన్ లో జరిగిన "విర్చుస్ వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 లో 400 మీటర్స్ , 200 మీటర్స్ లో రెండు స్వర్ణ పథకాలు సాధించిన పర్వతగిరి మండలం కల్లెడ గ్రామ ముద్దుబిడ్డ పారా అథ్లెట్ "జీవాంజి దీప్తి ని శాలువాతో సత్కరించి మరియు వారి తల్లి దండ్రులను అభినందించారు.

లిఈ సందర్భంగా మాజీ మంత్రి గారు మాట్లాడుతూ ఈ పార అథ్లెటిక్ లో వరుసగా రెండు పథకాలు గెలుపొందడం తెలంగాణ రాష్ట్రానికి అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా కు ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో మరెన్నో పథకాలు సాధించి , పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని మనస్పూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్ . మండల పార్టీ అధ్యక్షులు %డ% మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, దోమటి రాజు,చిరుత విజయ్ మండల నాయకులు తదితరులు ఉన్నారు...

## మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధునిక దంత చికిత్స: డాక్టర్ వినోద్



**మల్కాజిగిరి, నవంబర్ 1:** మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆధునిక దంత చికిత్స విభాగంలో శనివారం 58 ఏళ్ల రవీందర్ అనే రోగికి దంత చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఎగువ ముందరి పళ్లకు రూట్ కెనాల్ ఫిల్లింగ్ చేసి, పిన్ ఇంప్లాంట్స్ మరియు ఎల్‌సి కోర్ క్రౌన్‌లను అమర్చినట్లు దంతవైద్యులు డా. వినోద్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూ డా ఆధునిక సాంకేతిక పద్ధతులతో చికిత్సలు అందుబాటులోకి వస్తుండటం ప్రజలకు ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.

# కాలుష్య కారక పరిశ్రమలపై దోమడుగు గ్రామస్తుల ఆందోళన

**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 1(సమయం న్యూస్):**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామ సమీపంలోని కాలుష్య కారక పరిశ్రమలపై గ్రామస్తులు శనివారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పలు ఔషధ, రసాయన పరిశ్రమలు యాదేచ్ఛగా కాలుష్య జలాలను విడుదల చేస్తుండటంతో గ్రామ ప్రజల జీవన విధానం దెబ్బతింటోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా హెట్రో డ్రగ్స్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్య జలాలు నల్లకుంట, దోమడుగు చెరువు, రాయుని చెరువు లకు చేరడంతో చెరువులన్నీ దుర్వాసనలతో నిండిపోయి, వాటి ఆధారంగా సాగు చేసుకునే రైతులు తీవ్రమైన నష్టాలను ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. కాలుష్య నీటితో పంటలు ఎండిపోతున్నాయని, ఆ నీటిని త్రాగిన పశువులు, మూగజీవాలు మరణిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణానికి తీవ్రమైన ముప్పు వాటిల్లే విధంగా పరిశ్రమలు వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తూ, అధికారులు మౌనంగా ఉన్నారని గ్రామస్తులు విమర్శించారు. పరిశ్రమల నుంచి వెలువడే దుర్వాసన కారణంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు "కాలుష్య పరిశ్రమలు మూసివేయాలి", "పర్యావరణాన్ని కాపాడండి", "మా జీవనాధారాలను నాశనం చేయొద్దు" అంటూ



నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. మహిళలు, యువకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ఆందోళన కార్యక్రమం దోమడుగు ప్రధాన వీధుల గుండా సాగింది. స్థానిక ప్రజలు పరిశ్రమలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, కాలుష్య జలాల విడుదలను పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణమే దోమడుగు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కాలుష్య వ్యతిరేక పోరాట సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాలు, రైతులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి సత్తా ఏంటో చూపిస్తా.

● మహిళా మోర్చా కన్వీనర్ కొత్తపల్లి పద్మ



**జూబ్లీహిల్స్ నవంబర్ 1 సమయం న్యూస్ ప్రతినిధి.:** జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీజేపీ నియోజకవర్గ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి సత్తా ఏంటో చూపిస్తానని బీజేపీ మహిళా మోర్చా కన్వీనర్ కొత్తపల్లి పద్మా ధీమా వ్యక్తం చేశారు, ఇప్పటివరకు జూబ్లీహిల్స్ పరిధిలోని అన్ని డివిజన్లో బిజెపి నినాదమే వినిపిస్తుందని ప్రజలు స్పష్టంగా తెలిపారన్నారు. బిజెపికి సంపూర్ణ మద్దతు ఓటర్ల నుంచి లభిస్తుందని పద్మ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్. కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్. రమేష్. సాయి శక్తుల కృషి చేస్తున్నారని పేర్కొన్నారు, మహిళలు అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో మేరీ. లతోపాటు పాల్గొన్నారు

# హాలో మాల – చలో ఢిల్లీ

● రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం.

● జాతీయ మాల మహానాడు పొలిటి బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు.



**రాయపోల్,నవంబర్1:** రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హాలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిటి బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో హాలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హాలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ నరేష్, సిద్దిపేట జిల్లా మాల మహానాడు నాయకులు మండల యాదగిరి, పుట్ట రాజు,రాయపోల్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి, నాయకులు కనకస్వామి, బొల్లం రాజేష్, రాంపల్లి స్వామి, తూర్పు శ్రావణ్, సొక్కం సుధాకర్,పుట్ట కరుణాకర్,రాంపల్లి లింగం,మన్నె సన్నీ,బ్యాగరి నవీన్, బాలకృష్ణ, విష్ణు, అజయ్, భారత్,రాజు, విక్రమ్, బైండ్ల నరేష్,గొల్లపల్లి ప్రేమ్ కుమార్, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుడా కాలనీ శివాలయంలో లక్ష దీపార్చన పూజలు.

**శేరిలింగంపల్లి నవంబర్ 1 సమయం న్యూస్ ప్రతినిధి. :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హుడా కాలనీలోని శివాలయంలో లక్షదీపార్చన కార్యక్రమ పూజలు నిర్వహిస్తారని శేరిలింగంపల్లి నియోజక వర్గ బిజెపి మహిళా మోర్చా కన్వీనర్ కొత్తపల్లి పద్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు ఇతరులు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు. ఈ పూజలో పాల్గొన్న వారికి సకల శుభకార్యాలు నెరవేరుతాయని అందుకోసం భక్తులు లక్షదీపార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునేందుకు ముఖ్యమైన అవకాశం లభించింది అన్నారు.

1-11-25 Samayam_Layout 1 11/1/2025 9:41 PM Page 8




# అభివృద్ధి, సంక్షేమాలే కాంగ్రెస్ అజెండా

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం
- నీలం మధు ముదిరాజ్



**పటాన్ చేరు, సెప్టెంబర్ 01(సమయం న్యూస్) :** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలే ప్రధాన అజెండాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని వినోబా నగర్, సాయిరామ్ నగర్, సీతా నగర్ కాలనీల్లో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. వెల్డింగ్ షాపులు, చికెన్ సెంటర్లు, టైలర్ షాపులు, టిఫిన్ సెంటర్లలో కోలాహలంగా సాగిన ఈ ప్రచారంలో నీలం మధు ముదిరాజ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరు గ్యారంటీ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. బీసీ బిల్లుపై అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజమైన సామాజిక న్యాయం అందిస్తోందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బీజేపీలు అగ్రవర్ణ అభ్యర్థులను నిలబెడుతుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం బీసీ వర్గాల అభ్యర్థి నవీన్ యాదవ్‌ను బరిలో నిలబెట్టి సామాజిక సమతుల్యతకు నాంది పలికిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేసిన బిఆర్ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం నేర్పాల్సిన సమయం ఆసన్నమైందని నీలం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున నవీన్ యాదవ్ గెలిస్తే జూబ్లీహిల్స్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, సీనియర్ నాయకులు మురారి గాంధీ, బాలకృష్ణ, విగ్నేష్, బాబురావు, సతీష్ యాదవ్, ప్రదీప్ గౌడ్, రామకృష్ణ, ధనరాజ్, గోవర్ధన్, ఓంకార్, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ఐసీయూ నాయకులు, మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎంఆర్ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, సెప్టెంబర్ 01(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ కాలనీలో శనివారం నాడు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు తులసి రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజ నిర్వహించబడింది. ఈ సందర్భంగా పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై, అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి భక్తి ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని, ఇలాంటి పూజా కార్యక్రమాలు సమాజంలో సద్భావన, నీతి మార్గాలను ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, స్థానిక నాయకులు, భక్తజనులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**పటాన్ చేరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 01(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరన్నగూడెం గ్రామంలో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శనివారం కార్తీక మాస శనివారం సందర్భంగా భక్తి శ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించబడ్డాయి. కార్తీక శనివారం కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి వ్రతాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహక అధికారి గుప్తాల ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్రతాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలు వెలిగించి, శ్రీ వీరభద్ర స్వామి, భద్రకాళీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

# లీ ఫార్మా బాధిత కుటుంబానికి బీజేపీ నాయకుడి అండ

- రూ. 22 లక్షల ఆర్థిక సాయం , ఇద్దరికి ఉద్యోగాల కల్పన



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 01(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలోని లీ ఫార్మా లిమిటెడ్ కంపెనీలో ఇటీవల ప్రమాదవశాత్తూ కంపెనీలో గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన ఆశి శ్రీనివాస్ రావు కుటుంబానికి బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి అండగా నిలిచారు. ఆనంద్ కృష్ణారెడ్డి కంపెనీ యాజమాన్యంతో చర్చించి, బాధిత కుటుంబానికి రూ. 22 లక్షల ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులైన భార్య ఆశి వేణు, కుమారుడు ఆశి కళ్యాణరావు, కూతురు ఆశి ఉషలకు అందజేశారు. దీనితో పాటు, కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, మృతుడి కుమారుడు మరియు కూతురికి లీ ఫార్మా కంపెనీలోనే శాశ్వత ఉద్యోగాలు కల్పించేందుకు కంపెనీ యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగింది. కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి చేసిన ఈ సహాయానికి బాధిత కుటుంబ సభ్యులు మరియు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఈ చర్యను ప్రశంసిస్తూ ఆయన మానవతా దృక్పథాన్ని అభినందించారు.

# ఫుడ్ పాయిజన్ విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాము.

- భవిష్యత్తులో ఈ లాంటి సంఘటనలు జరుగకుండా పటిష్ట చర్యలు
- జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్



**ఇటిక్యాల నవంబర్01( సమయం న్యూస్) :** ఇటిక్యాల మండలం ధర్మవరం బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో శుక్రవారం రాత్రి భోజనం చేసి అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించినట్లు, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను శనివారం ఉదయం కలెక్టర్ పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులతో మాట్లాడి, చికిత్స అనంతరం వసతి గృహానికి వెళ్లవచ్చు అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం జరుగుతుందని వారి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.

వసతి గృహంలో మొత్తం 140 మంది విద్యార్థులకు గాను శుక్రవారం 110 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. రాత్రి క్యాబేజీ, క్యాలీఫ్లవర్ మొదటిసారి కలిపి వండడంతో ఈ ఆహారం పడని 54 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు చెప్పారు. విషయం తెలిసిన వెంటనే అంబులెన్సును పంపించి విద్యార్థులను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించినట్లు పేర్కొన్నారు. తమ అధికార యంత్రాంగం రాత్రంతా ఆసుపత్రిలోనే ఉండి ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించినట్లు తెలిపారు. తాను కూడా ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించినట్లు చెప్పారు. చికిత్స అనంతరం 32 మంది విద్యార్థులు బాగుండడంతో ఉదయం వారిని డిశ్చార్జి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన 22 మంది విద్యార్థులను కూడా వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి మధ్యాహ్నం వరకు డిశ్చార్జి చేయడం జరుగుతుందన్నారు. ఫుడ్ పాయిజన్ కు బాయిలర్ ఎగ్ కూడా కారణమని ఆరోపణలు వస్తుండడంతో శాంపిల్స్ ఉంటే ఫుడ్ ఇన్స్పెక్టర్ కు పంపించి పరీక్షలు చేయిస్తామన్నారు. ఈ సంఘటనపై సమగ్రంగా విచారణ జరిపించి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే బాధ్యులైన వారిని సస్పెండ్ చేస్తామన్నారు. నెల క్రితం తాను ఈ వసతి గృహాన్ని సందర్శించానని, వారానికి కనీసం మూడు విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సమస్యలు ఉంటే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆయా వసతి గృహాల్లో ఇప్పటికే ఫుడ్ కమిటీలను ఏర్పాటు చేసి అందులోని సభ్యులు వండిన భోజనం తిన్నాకే, మిగతా విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందన్నారు. కూరగాయలు, సరకుల నాణ్యతను ఫుడ్ కమిటీ సభ్యులు తనిఖీ చేస్తారని, నాణ్యత లేనివి సరఫరా చేసే గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, స్థానిక తహసిల్దార్లు సైతం నెలలో రెండు రోజులు సంబంధిత వసతి గృహాలను సందర్శిస్తారన్నారు. ఇకనుంచి వారానికోసారి సందర్శించేలా ఆదేశాలు జారీ చేస్తామని, అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఇందిర, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్ తదితరులున్నారు.

# ఐ.డీ.ఓ.సీలో కలెక్టర్, సీ.పీలతో భేటీ అయిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

- బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ



**నిజామాబాద్, నవంబర్ 01 ( సమయం న్యూస్).** రాష్ట్ర షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర అధికారులతో భేటీ అయ్యారు. పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అంతకుముందు ఆయన బాధిత సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమోద్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విధి నిర్వహణ సందర్భంగా కానిస్టేబుల్ హత్యకు గురి కావడం ఎంతో బాధ కలిగించిందని, బాధిత కుటుంబానికి కమిషన్ అండగా నిలుస్తుందని, పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు. చైర్మన్ వెంట ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, అభివృద్ధి శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు ఉన్నారు.

1-11-25 Samayam_Layout 1 11/1/2025 9:41 PM Page 9



# రైతులకు భరోసా ఇవ్వాలి

- పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టండి
- క్షేత్ర స్థాయి లో పరిశీలన లు జరగాలి
- స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి
- శాఖల వారీగా నివేదిక లని త్వరగా సమర్పించండి
- శాశ్వత, తాత్కాలిక మరమ్మత్తు లకి అంచనా లను రూపొందించండి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం నవంబర్01( సమయం న్యూస్).:** అకాల వర్షాల వల్ల కలిగిన నష్టాల నేపథ్యంలో.....క్షేత్ర స్థాయిలో అధికారులు రైతులకు భరోసా కల్పించాలని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారుఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టా ల మీద శాఖ ల వారీగా తీసుకోవలిసిన చర్యల గురించి శనివారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ నిర్వహించారుఈ సం దర్భంగా స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు మాట్లాడు తూ...యుద్ధ ప్రాతిపదికన నష్టాలను వివిధ శాఖల అధికా రులు పక్కాగా అంచనా వేయాలన్నారుపూర్తిగా తడిసిన ధాన్యం ని కూడా కొనుగోలు చేస్తామని... ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారులు ఆ దిశగా క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేయాలన్నారురైతులకు భరోసా ఇవ్వాలని.... కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలని.. కొన్న ధాన్యం మిల్లులకి రవాణా చేసి, మిల్ యాజమాన్యం త్వర గా బస్తా లను దింపుకునేలా అధికారులు పర్యవేక్షణ జరగాలన్నారుదెబ్బ తిన్నపి ఆర్, ఆర్ అండ్ బి రోడ్ ల ను, కొట్టుకొని పోయిన కల్వర్టు లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు నష్టాల అంచనా తో పాటు...యాసంగి సాగు కి రైతులకు ఇబ్బందులు కలగకుండా యాక్షన్ ప్లాన్ ఉండాలన్నారు చాలా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయా యని... రవాణా పరం గా...రోడ్ కనెక్టివిటీ ని వెంటనే పునరుద్ధరిం చాలన్నారు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ...వర్ష ప్రభావం వల్ల జిల్లా లో వాటిల్లిన నష్టాన్ని వివిధ శాఖల అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలన లు జరిపి త్వరగా నివేదికలను రూపొందిం చాలన్నారుపి ఆర్,ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు... క్షేత్ర స్థాయి సందర్శన కి వెళ్ళినప్పుడు జరిగిన నష్టాన్నిఫోటో లతో సహా సబ్మిట్ చేయాలన్నారు

శాశ్వత, తాత్కాలికంగా చేయాలిసిన మరమ్మత్తు లకై తగు చర్యలు తీసుకోవాలన్నారుమున్సిపాలిటీ కి సంబంధించి ప్రతీ వార్డు ను సందర్శించి... జరిగిన నష్టాన్ని అంచనా వేయాలన్నారు.విద్యుత్ కి సంబందించి... పడి పోయిన కరెంట్ పోల్, ట్రాన్స్ఫర్ లను త్వరగా గుర్తించి మరమ్మత్తు లు చేయాలనీ... ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడా లన్నారుఅత్యంత ప్రాధాన్యం గా చేయాలిసిన మరమ్మత్తు ల వివరాలను ఈరోజె అందించాలన్నారు వ్యవసాయ, ఉ ద్యనవన, పి ఆర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖల కు సంబందించి... ఇప్పటివరకు చేసిన అంచనా వివరాల ను శాసనసభ్యులు, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారుఈ సమా వేశం లో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలో మ్, ఆర్డీ వో లు గోపిరామ్, వెంకన్న, డి ఆర్డీ ఓ పీడీ, వ్యవ సాయ, ఉద్యనవన, పి ఆర్, ఇరిగేషన్ మార్కెటింగ్, సివిల్ సప్లై తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

# స్వయం ఉపాధి దిశగా యువత ముందుకు రావాలి

## -జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ నవంబర్01( సమయం న్యూస్). :** ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి అవకాశాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.శనివారం ఆదిలాబాద్‌లోని టిటిడిసి భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ సెంట్రింగ్ యూనిట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. శిక్షణ పొందిన యువత నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుని స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. నిర్మాణ రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికులను తీర్చిదిద్దడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.కష్టపడి నేర్చుకుంటే ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు తప్పక లభిస్తాయని, జిల్లాలో ఇలాంటి మరిన్ని శిక్షణా కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా మాట్లాడుతూ, శిక్షణ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తోందని, మహిళలు కూడా ఈ రంగంలో ముందుకు రావాలని సూచించారు.

అనంతరం శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు కలెక్టర్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ డిపిఎం, ఎపిఎం, న్యాక్ ఏడి స్వప్న రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వలన జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా ప్రతిపాదనలు పంపండి.

- అలసత్వం లేకుంగా పునరావాస చర్యలు చేపట్టండి.
- జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు.
- చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావు



**హైదరాబాద్ నవంబర్ 01( సమయం న్యూస్) :** హైదరాబాద్ నవంబర్ 1 : గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలకను గుణంగా మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వ హణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫ రెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు ఈ మొంథా తుఫాన్ కు ప్రభావితమయ్యాయని తెలిపారు. జిల్లాలలో జరిగిన పంట నష్టం తో పాటు, రహదారులు, నీటి వనరులు, పశువులు, ప్రాణ నష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ఏవిధమైన సూచనలు లేకుండా 25 నుండి 30 సెంటీమీటర్ల వర్షపాతం ఆకస్మికంగా కురుస్తోందని, ఈ నేపథ్యంలో అత్యవసర సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలను రూపొందిం చుకోవాలని సి.ఎస్ సూచించారు. తుఫాన్ ప్రభావంతో ఆ యా జిల్లాలలో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు, నీటి వనరులకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలు ధ్వంసం అయితే వాటి పునరుద్ధరణకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్టు సీఎస్ తెలిపారు. అదే విధంగా తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు వీలుగా నష్టం వివరాలను సోమవారం వరకు పంపించాల్సిందిగా కోరారు. అలసత్వం లేకుండా పునరావాస చర్యలు తీసుకోవాలని కోరారు.

# రాజీవ్ యువ వికాస్ నిధులు మంజూరు చేయాలి.



**రాయపోల్,నవంబర్1:** దరఖాస్తులకే పరిమితం కాకుండా రాజీవ్ యువ వికాస్ పతకాన్ని అమలు చేయాలని మండల కేంద్రం రాయపోల్ కు చెందిన మహమ్మద్ సాజిద్ అన్నారు.శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తులు తీసుకోవడం తప్ప రాజీవ్ యువ వికాస్ పథకం అమలు చేయడం లేదన్నారు. ఈ పథకానికి రాష్ట్రంలో నిరుద్యోగులు అందరూ దరఖాస్తు చేసుకున్నారని,ప్రభుత్వం జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఎంపికైన లబ్దిదారులఅందరికీ నిధులు ఇస్తామని ప్రకటించి అర్ధాంతరంగా వాయిదా వేసిందని,దాదాపు 5 నెలలు కావస్తున్నా నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎపికైన లబ్దిదారులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

# గుండె పోటుతో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ మృతి






**పరిగి మున్సిపల్(మం)నవంబర్,01(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిషత్ కార్యాలయంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న యం.రవికాంత్ రెడ్డి గుండె పోటుతో మరణించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం వరకు విధులు నిర్వహించిన యం. రవికాంత్ రెడ్డి శనివారం ఉదయం గుండె పోటు వలన మరణించినారు. వారి మరణానికి మండల సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు తోపాటు ఉపాధి హామీ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సహా ఉద్యోగి, కలుపుగోలుగా వుండే వ్యక్తి అకాల మరణం కలిచి వేసిందని మండల పరిషత్ సిబ్బంది తెలిపారు.

# మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ.!

- మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్!!




**శివంపేట నవంబర్ 1 ( సమయం న్యూస్) :** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్ మరియు స్నేహితులతో కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో అనారోగ్యలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శివ గౌడ్ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తండ్రి మైనంపల్లి హనుమంతరావు బాటలో నడుస్తూ ప్రజాసేవే పరమవదిగా రాజకీయాల్లో సరికొత్త మార్పులకు నాంది పలుకుతున్న యువ నాయకులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అని అన్నారు. ఆ భగవంతుని దయవల్ల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివ గౌడ్ అన్నారు.

# ఇంటి తాళాలు విరగొట్టి దొంగతనానికి పాల్పడిన దుండగులు

## - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం

## - ఎస్సై బాల వెంకటరమణ

**బొంరస్ పేట మండలం, నవంబర్,01(సమయం న్యూస్) :** ఇంటి తాళాలు విరగొట్టి దుండగులు దొంగ తనానికి పాల్పడిన సంఘటన వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట్ మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై బాల వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు...బొంరాస్ పేట్ మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామానికి చెందిన చాకలి సంగమేశ్వర్ హైదరాబాద్లో ఉద్యోగ రీత్యా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అక్టోబర్ 27 న తన ఇంటికి తాళం వేసి హైదరాబాద్ కు వెళ్ళాడు. ఎవరో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలు విరగొట్టి బీరువాలో ఉన్న పది తులాల వెండి, రూ.15 వేలు నగదు దొంగలించారు. శనివారం బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బొంరాస్ పేట్ ఎస్సై బాల వెంకటరమణ తెలిపారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

- చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్.



**పెంబి నవంబర్01( సమయం న్యూస్). :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి శనివారం పెంబి మండలంలోని కోసగుట్ట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నిర్మాణ పనులను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీపీవో శ్రీనివాస్, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ బ్యాంకు ఖాతా వివరాలను అందించాలి
- జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, నవంబర్ 01( సమయం న్యూస్) :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం శాఖలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో నిధులు ఏమైనా ఉన్నాయా సరి చూసుకోవాలని, దీనికి సంబంధించి పెద్దపల్లి జిల్లా కు చెందిన 4.5 కోట్ల నిధులను ఉపయోగించని ఖాతాల నుంచి ఆర్.బి.ఐ వెనక్కి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని, వాటిని మళ్ళీ మన బ్యాంకు ఖాతాలలో తీసుకొని వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే శుక్రవారం నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉంటే వాటి వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వస్తువుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు. ప్రతి జిల్లా అధికారి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహానికి నూతన ఆరంభం

- జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ప్రారంభించిన
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..



**హనుమకొండ, నవంబర్ 1 ( సమయం న్యూస్).:** ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం మరియు చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు శనివారం రోజున పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ గారితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అన్నారు. ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరు అని తెలిపారు. తరువాత, ఎమ్మెల్యే మరియు కలెక్టర్ గారు సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు.

# మున్సిపాలిటికి మంజూరు అయిన 50కోట్ల అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలి

- టోపోగ్రాఫి ఆధారంగా డ్రైనేజిలు, సిసి రోడ్లు డిజైన్ చేయాలి
- మున్సిపాలిటీలో ఎక్కడా ఒక్క చుక్క నీరు ఆగకుండా డ్రైనేజీల నిర్మాణం చేయాలి
- ప్రాధాన్యత క్రమంలో 50కోట్ల పనులను చేపట్టాలి
- స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి



**జనగాం నవంబర్01( సమయం న్యూస్). :** స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హల్ లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో ఎక్కడా కూడా ఒక్క చుక్క డ్రైనేజీ వాటర్ , వర్షపు నీరు ఆగకుండా డ్రైనేజిల నిర్మాణం, వరద కాలువల నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. ముందుగా టోపోగ్రాఫి ఆధారంగా డ్రైనేజీలు, వరద కాలువలు, సిసి రోడ్లు డిజైన్ చేయాలని సూచించారు. మొదటి ప్రాధాన్యత గా...18డివిజన్లలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని అన్నారు. రెండవ ప్రాధాన్యతలో వరద కాలువల నిర్మాణం, రోడ్డు వెడల్పు పనులు, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. మూడవ ప్రాధాన్యతలో బిల్డింగ్స్, పార్క్, ఇంటిగ్రెటెడ్ మార్కెట్ పనులు చేపట్టాలని సూచించారు.

నెల రోజులలో మొత్తం 50కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆర్డివో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలని సూచించారు. పక్కాగా డ్రైనేజి అవుట్ లెట్ లను గుర్తించి డ్రైనేజీలు, వరద కాలువల నిర్మాణం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డివో వెంకన్న, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వరద ప్రభావిత బాధితులకు ఆర్థిక సహకారం

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో వేగవంతం గాఈ శానిటేషన్ పనులు.....
- 29 వ డివిజన్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయి పర్యటనలు...



**వరంగల్ నవంబర్01( సమయం న్యూస్).:** రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ప్రభావిత బాధితులకు ఆర్థిక సహకారం అందించుటకు. చర్యలు తీసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని ఎస్ సి కాలనీ, బాబీ ఫంక్షన్ హాల్ ప్రాంతం రఘునాథ కాలనీ ప్రాంతాల్లో శనివారం క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరదల బాధితులకు ఆపన్న హస్తం అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నగరం లో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసా కల్పించారని, వరద వెళ్లిపోయిన అనంతరం కాలనీ లలో గృహాల్లో బురద తో పాటు చెత్త చెదారం వర్షం వల్ల నీళ్ళ లో కొట్టుకు వచ్చిన వస్తువులు, క్రిమి కీటకాలు తొలగించుటకు అధికారులు అవసరం మేరకు యంత్రాలు సిబ్బందిని వినియోగించి యుద్ధ ప్రతిపాదికన పారిశ్యుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. వరద ప్రభావం వల్ల దెబ్బతిన అంతర్గత రోడ్లు డ్రైన్ లకు సంబంధించిన అంచనాలను తయారు చేయాలని ఎస్ ఈ ని మేయర్ ఆదేశించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం మేరకు భారీ వర్షాల వల్ల కూలిపోయిన ఇళ్లకు బాధితులకు నష్టపర పరిహారం అందజేయాలన్నారు. ముఖ్యమంత్రి సూచించినట్లు వం ద ప్రభావానికి గురైన దారిద్ర్య రేఖకు దిగివనున్న కుటుం బాలకు ఒక నెల రేషన్ సరుకులు అందివ్వాలని, కూలి పోయిన ఇండ్లకు రూ.15 వేలు నష్టపరిహారం అందిం చేందుకు డివిజన్ లలో ముంపుకు గురైన గృహాల సమగ్ర సమాచారాన్ని తహసీల్దారులు వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో లో సంయుక్తంగా పరిశీలించి నమోదు చేసి నష్టాన్ని అంచనా వేయాలని పూర్తి స్థాయి పరిశీలన గృహ యాజమాన్యాలకు ప్రభుత్వం పరి హారాన్ని చెల్లిస్తుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశా రు. ఎస్ ఈ సత్యనా రాయణ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈఈ రవి కుమార్ ఆర్ఓ శ్రీనివాస్ డిఈ రాగి శ్రీకాంత్ ఆర్ ఐ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన
- నూతనంగా ఎంపికైన ప్రైవేట్ ఉద్యోగులు



**పెద్దపల్లి, నవంబర్-01( సమయం న్యూస్) :** పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్ నందు నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన యువత శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీ నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన గుర్రాల సింధుజ, పెర్క సాయి సింధు, మినీష ఓడనాల లను కలెక్టర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

02-11-25 Samayam_Layout 1 11/2/2025 5:22 AM Page 11





## రోహన్ బోపన్న ఆటకు గుడ్ బై

### ప్రొఫెషనల్ టెన్నిస్‌కు రిటైర్మెంట్

భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న ప్రొఫెషనల్ ఆటకు గుడ్‌బై చెప్పేశాడు. ఈ మేరకు తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు. సుదీర్ఘమైన కెరీర్‌లో తనకు సహకరించిన వాళ్లందరికీ, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపాడు. ఆయనకు స్టార్ అథ్లెట్లు సానియా మీర్జా, పీవీ సింధు శుభాకాంక్షలు తెలిపారు. 2002లో అరంగేట్రం చేసిన బోపన్న దాదాపు రెండు దశాబ్దాలకు పైగా టెన్నిస్‌లో అనేక టోర్నమెంట్‌ల్లో ఆడాడు. కాగా, 45ఏళ్ల బోపన్న భారత్ తరఫున గతేడాదే తరఫున రిటైర్మెంట్ ప్రకటించినా, ఇప్పటిదాకా ప్రొఫెషనల్ గ్రాండ్‌స్లామ్ అలాగే టోర్నీల్లో కొనసాగాడు. ఇకపై టెన్నిస్‌కు సంబంధించి ఏ టోర్నీలోనూ బోపన్న బరిలో దిగడు.'ఇక గుడ్ బై, కానీ ఇది ముగింపు కాదు. మనకు జీవితాన్నిచ్చిన దానికి వీడ్కోలు ఎలా పలుకుతాం? అయితే 20ఏళ్ల ఈ సుదీర్ఘమైన జర్నీ తర్వాత రాకెట్‌ను వదిలేస్తున్నాను. ఇది రాస్తున్నప్పుడు నా నా హృదయం బరువెక్కింది. భారత్‌లోని కూర్గ్ అనే చిన్న పట్టణంలో మొదలైన నా ప్రయాణం ప్రపంచంలోని అతిపెద్ద టోర్నీల దాకా సాగడం అవాస్తంగా అనిపిస్తాయి. టెన్నిస్ ఒక ఆట మాత్రమే కాదు. నేను ఓడిపోయినప్పుడు నా బలాన్ని, ప్రపంచం నన్ను అనుమానించినప్పుడు నమ్మకాన్ని ఇచ్చింది"నా తల్లిదండ్రులే నా హీరోలు. నాకు మద్దతుగా ఉంటూ వాళ్లు ప్రతీది ఇవ్వడం వల్లే నేను నా కల నెరవేర్చుకోగలిగాను. నా కోసం మీరు చేసిన త్యాగాలు నేను మర్చిపోను. నా సోదరి రష్మీ అన్నింటిలోనూ నన్ను ప్రోత్సహించింది. అలాగే నేను సాధించిన ప్రతి విజయం వెనుక నా భార్య సుప్రియ ప్రేమ, ఓర్పు ఉంది. నేను గత సంవత్సరాల్లో నేను ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ నా కూతురు త్రిధ కోసమే ఆడాను. నువ్వు ప్రాణం' అని బోపన్న ఎమోషనల్ నోట్ పోస్టు చేశాడు.బోపన్న తన కెరీర్‌లో ఇప్పటి వరకూ 26 డబుల్స్ టైటిల్స్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్‌ను కూడా అందుకున్నాడు. దీంతో పాటు డబుల్స్‌లో నెం.1 ర్యాంక్ సాధించాడు. 2017లో ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గానూ చరిత్రకెక్కాడు. 2018 ఆసియా గేమ్స్‌లో బోపన్న- దివిజ్ జోడీ పురుషుల డబుల్స్‌లో గోల్డ్ మెడల్ దక్కించుకుంది.2022 ఆసియా గేమ్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ బోపన్న పసిడి దక్కించుకున్నాడు. 2010, 2023లో యూఎస్ ఓపెన్‌లో డబుల్స్ ఫైనల్ వరకూ చేరుకున్నాడు. ప్రతిష్టాత్మక వింబుల్డన్‌లో మూడుసార్లు (2013, 2015, 2023), ఫ్రెంచ్ ఓపెన్‌లో (2022, 2024) రెండుసార్లు డబుల్స్ సెమీస్?కు అర్హత సాధించాడు. 2012, 2016 ఒలింపిక్స్‌లోనూ బోపన్న భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టెన్నిస్?లో బోపన్న అందించిన సేవలకుగానూ భారత ప్రభుత్వం అతడికి 2018లో అర్జునా అవార్డు ప్రదానం చేసింది.

## ఆసుపత్రి నుంచి శ్రేయాస్ అయ్యర్ డిశ్చార్జ్

టీమిండియా స్టార్ క్రికెటర్ శ్రేయాస్ అయ్యర్ ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే మ్యాచ్ సమయంలో గాయపడిన విషయం తెలిసిందే. హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ ఆటగాడు అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్ పట్టే ప్రయత్నంలో.. శ్రేయాస్ పక్కటెముకలకు బలమైన గాయమైంది. దీంతో వైద్య సిబ్బంది సహాయంతో శ్రేయాస్ గ్రౌండ్ వీడాడు. గాయం తీవ్రం కావడంతో అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి ఐసీయూలో ట్రీట్మెంట్ అందించారు.తాజాగా శ్రేయాస్ అయ్యర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఈ విషయాన్ని బీసీసీఐ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్యం కుదుటపడిందని.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలిపింది. ఈ సందర్భంగా సిడ్నీ డాక్టర్ కొరొష్ హగిగి, అతడి వైద్య బృందానికి, అదేవిధంగా భారత్‌కు చెందిన డాక్టర్ దిన్షా పార్డీవాలాకు బీసీసీఐ ధన్యవాదాలు చెప్పింది. శ్రేయాస్ త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు తెలిపింది. అయితే శ్రేయాస్ అయ్యర్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పటికీ కొన్నాళ్లు సిడ్నీలోనే ఉండనున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. విమాన ప్రయాణం చేయొచ్చునని వైద్యులు చెప్పిన తరువాతే.. శ్రేయాస్ ఇండియాకి తిరిగి రానున్నాడు. ఇక తన హెల్త్‌పై సోషల్ మీడియా వేదికగా శ్రేయాస్ అయ్యర్ రెండ్రోజుల క్రితం స్పందించాడు. ప్రస్తుతం కోలుకుంటున్నాను. రోజురోజుకు మరింత మెరుగ్గా అనిపిస్తుంది. క్లిష్ట సమయంలో అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలని శ్రేయాస్ తెలిపాడు.

# ప్రపంచ కప్ ఫైనల్ విజేతగా నిలిచేనా!?

### ఓపెనింగ్ జోడీపైనే అందరి దృష్టి.. మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్




మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు, దక్షిణాఫ్రికా జట్టు మధ్య డివై పాటిల్ స్టేడియంలో తలపడనున్నాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలోని టీమిండియా సెమీ-ఫైనల్‌లో చరిత్ర సృష్టించి ఫైనల్‌కు చేరుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 339 పరుగుల టార్గెట్ ఛేదించి టైటిల్ రేసులోకి వచ్చింది. మహిళల వన్డే చరిత్రలో ఇది అతిపెద్ద రన్ ఛేజింగ్. 7 సార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియాను ఓడించి భారత మహిళల జట్టు 3వసారి వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. దక్షిణాఫ్రికా జట్టు తొలిసారిగా ఫైనల్ చేరింది. టైటిల్ మ్యాచ్‌లో డివై పాటిల్ స్టేడియం పిచ్ రిపోర్ట్ కీలకం కానుంది. రెండు జట్ల ప్లేయింగ్ 11 మరియు మ్యాచ్ ప్రిడిక్షన్ వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. సెమీఫైనల్‌లో స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 127 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించింది. ఫైనల్‌లో కూడా మంధాన, హర్మన్ ప్రీత్, జెమీమా నుంచి ఈ తరహా ప్రదర్శనను ఆశిస్తున్నారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ టోర్నమెంట్‌లో రెండు, మూడు మ్యాచ్ లలో కీలక ఇన్నింగ్స్ ఆడినా జట్టు ఓటమిపాలైంది. కానీ ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో 89 పరుగులు చేసి ఆకట్టుకుంది. ప్రతీకా రావల్ గాయంతో మరో ఓపెనర్ షెఫాలీ వర్మ భారత జట్టులోకి వచ్చింది. అయితే సెమీఫైనల్‌లో ఆమె కేవలం 10 పరుగులు చేసింది. ఫైనల్‌లో గెలవాలంటే షెఫాలీ, మరో ఓపెనర్ స్మృతి మంధానా మంచి ఓపెనింగ్ ఇవ్వడం చాలా ముఖ్యం. వీరిద్దరూ ఎటాకింగ్ బ్యాటింగ్ తో మొదలుపెట్టాలని అంతా ఆశిస్తున్నారు.దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ బ్యాటింగ్ ఇన్నింగ్స్ ప్రారంభించనుంది. మొదట్లోనే భారత బౌలర్లు ఆమెను కట్టడి చేయాలి. లేకపోతే ఆమె సమస్యగా మారవచ్చు. సెమీఫైనల్‌లో ఆమె 169 పరుగులు చేసి చరిత్ర సృష్టించింది. రేణుకా సింగ్, క్రాంతి గౌడ్ మొట్లోనే సఫారీల వికెట్లు తీస్తే ప్రయోజనం ఉంటుంది.నల్లపురెడ్డి చరణి పరుగులు నియంత్రించడంలో సక్సెస్ అవుతోంది. దీప్తి శర్మ సెమీఫైనల్‌లో ఎక్కువ పరుగులు ఇచ్చింది. కానీ టోర్నమెంట్‌లో ఆమె ఆల్ రౌండ్ ప్రదర్శనలో రాణించింది. డివై పాటిల్ స్టేడియం పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. కనుక ఫైనల్‌లో హై స్కోరింగ్ నమోదయ్యే అవకాశం ఉంది. ఇక్కడ ఫాస్ట్ బౌలర్ల కంటే స్పిన్నర్లకు ఎక్కువ అనుకూలం. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకోవచ్చు. మ్యాచ్ రోజు వర్షం పడే అవకాశం ఉంది. మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 220. వాతావరణం విషయానికి వస్తే ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు 25 శాతం వర్షం పడే అవకాశం ఉంది. గంటకు 16 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచనున్నాయి. ఈసారి కొత్త ప్రపంచ ఛాంపియన్ జట్టును చూడనున్నాం. ఇరు జట్లు ఇప్పటివరకు ఒక్క టైటిల్ గెలవలేదు. హర్మన్‌ప్రీత్ కౌర్ అండ్ టీమ్ టైటిల్ గెలిచే అవకాశం 70 శాతం కంటే ఎక్కువ. భారత్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఇదే స్టేడియంలో ఓడించింది. హర్మన్‌ప్రీత్, జెమీమా అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. హెడ్ టు హెడ్ గణాంకాల్లో భారత్ ముందంజలో ఉంది. అయితే దక్షిణాఫ్రికాపై ఒత్తిడి కూడా ఎక్కువగా ఉంటుంది. ఆ జట్టు తొలిసారిగా ఫైనల్ ఆడుతోంది. దాంతో భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ ఛాంపియన్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్ నవంబర్ 2న డివై పాటిల్ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు స్టార్ట్ అవుతుంది. టాస్ 2:30 గంటలకు వేస్తారు. మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం స్టార్ స్పోర్ట్స్ ఛానెల్‌లో, లైవ్ స్ట్రీమింగ్ జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఎంత పవర్‌ఫుల్ జట్టో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పురుషుల క్రికెట్ అయినా.. మహిళల్లో అయినా ఆస్ట్రేలియా జట్టుకు తిరుగు లేదు. పురుషుల క్రికెట్‌లో ఐసీసీ టైటిళ్లన్నీ గెలవడంతో పాటు అత్యధిక ట్రోఫీలు అందుకున్న ఏకైక టీమ్‌గా ఆసీస్ చరిత్ర సృష్టించింది. ఏకంగా 6 వన్డే ప్రపంచకప్(1987, 1999, 2003, 2007, 2015, 2023)ట్రోఫీలను గెలుచుకున్న ఆస్ట్రేలియా.. ఒక టీ20 ప్రపంచకప్ (2021), వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(2023), రెండు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ(2006, 2009), ఐసీసీ సూపర్ సిరీస్(2005)తో మొత్తం 11 టైటిళ్లను అందుకుంది.ఆస్ట్రేలియా మహిళల జట్టు 13 సార్లు ఐసీసీ టైటిల్స్ అందుకుంది. వన్డే ప్రపంచకప్‌ను(1978, 1982, 1988, 1997, 2005, 2013, 2022) ఏడు సార్లు గెలిచిన ఆసీస్ మహిళల టీమ్.. 6 సార్లు(2010, 2012, 2014, 2018, 2020, 2023) టీ20 ప్రపంచకప్ గెలుచుకుంది. ఇంత ఘనమైన రికార్డ్ ఉన్న ఆస్ట్రేలియా జట్లు గత రెండేళ్లుగా ఐసీసీ టైటిల్ అందుకునేందుకు తడబడుతున్నాయి.భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీని చివరి సారిగా ఆస్ట్రేలియా పురుషుల జట్టు గెలవగా.. మహిళల టీమ్ అదే ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఆ తర్వాత ఐదు ఐసీసీ టోర్నీల్లో ఆస్ట్రేలియా జట్లు బరిలోకి దిగగా.. ఒక్క టోర్నీ కూడా గెలవలేకపోయింది. అయితే ఆసీస్‌కు టైటిల్ శాపం తగలిందని, దాంతో ట్రోఫీని గెలవలేకపోతుందని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. పురుషుల వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆసీస్ స్టార్ బ్యాటర్ మిచెల్ మార్ష్ ట్రోఫీపై కాలు పెట్టి దిగిన ఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. అప్పట్లో ఈ ఫొటోపై తీవ్ర విమర్శలు వచ్చాయి. టైటిల్ కాళ్లు పెట్టడం ఏంటని నెటిజన్లు మండిపడ్డారు. కాళ్లు పెట్టి ట్రోఫీని అవమానించడంతోనే ఆ జట్టుకు మరో ట్రోఫీ దక్కడం లేదని తాజాగా నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఈ టోర్నీ తర్వాత జరిగిన టీ20 ప్రపంచకప్ 2024లో ఆస్ట్రేలియా లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. ఛాంపియన్స్ ట్రోఫీలో సెమీఫైనల్లో ఓటమిపాలైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో సౌతాఫ్రికా చేతిలో ఖంగుతిన్నది. తాజాగా మహిళల వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓడింది. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను చేజార్చుకుంది. 339 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయిన ఆసీస్.. మూడు ఈజీ క్యాచ్‌లను వదిలేసింది. ఫీల్డింగ్‌కు పెట్టింది పేరు అయిన ఆసీస్.. క్యాచ్‌లు వదిలేయడంతో నెటిజన్లు అవాక్కయ్యారు. ట్రోఫీపై కాలుపెట్టిన పాపమే ఆసీస్‌ను వెంటాడుతుందని అభిప్రాయపడుతున్నారు.

**భారత జట్టు యొక్క ప్లేయింగ్ 11 (అంచనా)**

షెఫాలీ వర్మ, స్మృతి మంధానా, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, క్రాంతి గౌడ్, నల్లపురెడ్డి చరణి, రేణుకా సింగ్.

**దక్షిణాఫ్రికా జట్టు యొక్క ప్లేయింగ్ 11 (అంచనా)**

లారా వోల్వార్ట్ (కెప్టెన్), టాజ్మిన్ బ్రిట్స్, సునే లూస్, అన్నే బాష్, మారిజన్ కాప్, సినోలో జాఫ్తా (వికెట్ కీపర్), ఎనేరీ డర్క్సెన్, క్లో ట్రయాన్, నదీన్ డి క్లార్క్, అయబాంగా ఖాకా, నోన్‌కులులేకో మ్లాబా.

# మూడో టీ20లో విజయంపై భారత్ కసరత్తు

### టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు?
### వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్
### అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే అవకాశం
### హర్షిత్ రాణా, కుల్దీప్ పై వేటు పడే చాన్స్

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లోనూ వెనుకంజలో నిలిచిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్దమైంది. హోబర్ట్ వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 వర్షార్పణం కాగా.. రెండో టీ20లో ఆసీస్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. చెత్త బ్యాటింగ్ భారత్ 125 పరుగులే చేయగా.. ఆసీస్ మరో 40 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.పరిస్థితులు అంచనా వేయకుండా దూకుడుగా ఆడటం టీమిండియాకు నష్టం చేసింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయింది. ఈ క్రమంలోనే మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. మరోవైపు ఆస్ట్రేలియా మాత్రం మూడో టీ20 కూడా గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలనుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.రెండో టీ20 ఓటమి నేపథ్యంలో టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా టాప్ టీ20 బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాను తొలి రెండు టీ20లు ఆడించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. బ్యాటింగ్ డెప్త్ కోసం హర్షిత్ రాణాను ఆడించిన టీమిండియా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రెండో టీ20లో హర్షిత్ రాణా బ్యాట్‌తో రాణించినా బౌలింగ్‌లో తేలిపోయాడు. ఈ క్రమంలో హర్షిత్ రాణాను తప్పించి అతని స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్ ఉంది.రెండో టీ20లో ధారళంగా పరుగులిచ్చిన కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించవచ్చు. పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉండటంతో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు అవసరం లేదనే అభిప్రాయం కలుగుతోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సత్తా చాటుతుండటంతో కుల్దీప్ యాదవ్‌ను బెంచ్‌కు పరిమితం చేయడమే ఉత్తమమనిపిస్తుంది. ఒకవేళ కుల్దీప్ యాదవ్‌ను కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణా స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగుతాడు.బ్యాటింగ్‌లో విఫలమైనా పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బరిలోకి దిగనున్నారు. రెండో టీ20లో బ్యాటర్లంతా విఫలమైన వేళ అభిషేక్ శర్మ ఒంటరి పోరాటం చేశాడు. శుభ్‌మన్ గిల్ కూడా చెలరేగాల్సి ఉంది. ఈ ఇద్దరూ పవర్ ప్లే పూర్తయ్యే వరకు క్రీజులో ఉంటే టీమిండియాకు తిరుగుండదు.మూడో స్థానంలో బరిలోకి దిగిన సంజూ శాంసన్ తీవ్రంగా నిరాశపర్చాడు. అతను తన సత్తా చాటాల్సిన అవసరం ఉంది. తొలి టీ20లో చెలరేగిన సూర్యకుమార్ యాదవ్.. రెండో టీ20లో మాత్రం రాణించలేకపోయాడు. అతను కూడా సత్తా చాటాల్సి ఉంది. తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్ కూడా చెలరేగాల్సి ఉంది. స్పెషలిస్ట్ పేసర్‌గా బుమ్రా సత్తా చాటగా అతనికి అర్ష్‌దీప్ సింగ్ అండగా నిలవనున్నాడు.

**ఆస్ట్రేలియాతో మూడో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్





వర్మ, సంజూ శాంసన్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్/హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా

02-11-25 Samayam_Layout 1 11/2/2025 5:22 AM Page 12



# కథ పాతదే అయినా..జాతర కొత్తది

## అభిమానులకు రవితేజ మాస్ జాతర



ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు. లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు? ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ. కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని.. తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది. హీరో అడవివరంకి ట్రాన్స్‌ఫర్ అవడం.. అక్కడ తనకు శివుడి గ్యాంగ్‌కు మధ్య జరిగే చిన్నపాటి గొడవలతో కథ కాస్త వేగం పుంజుకుంటుంది. శివుడు గంజాయి స్మగ్లింగ్ కోసం రైల్వేని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకోవడం.. దాన్ని అడ్డుకునేందుకు హీరో రంగంలోకి దిగడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో ఊరి ప్రజలతో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్ పంచుతుంది. హీరోని చంపేందుకు శివుడి మామ రంగంలోకి దిగడం.. ఈ క్రమంలో అడవిలో వాళ్ల మధ్య వచ్చే ఫైట్ సీక్వెన్స్ రోమాంచితంగా ఉంటుంది. శివుడి ఇంటికొచ్చి హీరో చేసే విధ్వంసం కూడా థ్రిల్ పంచుతుంది. ప్రీ క్లైమాక్స్‌లో రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్‌గా హనుమాన్ భేరి పాత్రలో రాజేంద్రప్రసాద్ చేసే యాక్షన్ హంగామా అలరిస్తుంది. ఈ సినిమాని పూర్తిగా రవితేజ తన భుజాలపై మోశారు. వింటేజ్ స్టైల్, శ్వాగ్, ఎనర్జీతో లక్ష్మణ్ భేరిగా తెరపై ఆయన చేసిన సందడి..్ర÷ట్స్, పాటల్లో చూపించిన హుషారు.. తనదైన కామెడీ టైమింగ్.. అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. శ్రీలీల రవితేజతో కలిసి ఆమె వేసిన హుషారైన స్టెప్పులు మెప్పిస్తాయి. అభిమానులు మెచ్చేలా రవితేజను ఎనర్జిటిక్‌గా చూపించడంలో సఫలమయ్యారు.




# పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# రోషన్ నటించిన ఛాంపియన్ టీజర్ విడుదల




నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛాంపియన్' స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనున్న ఈ సినిమాలో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపిస్తున్నారు. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' టీజర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేయగా, తాజాగా రిలీజైన టీజర్ సినిమా స్థాయిని పెంచింది. 'ఛాంపియన్' కథ స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ అయిన మైఖేల్ సీ. విలియ-ఎమ్స్ చుట్టూ తిరుగుతుంది. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది. వీరిద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ ? ఈ అన్ని ఎలిమెంట్స్‌ను అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్‌ఫుల్ విజువల్స్‌ను క్యాప్చర్ చేయగా, మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. 'ఛాంపియన్' టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.



# విడుదలకు రెడీగా ఆంధ్ర కింగ్ తాలూకా

ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ - మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు. ఈ పాటలో రామ్ - భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి తీసుకొచ్చేందుకు నిర్మాతలు నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై స్పష్టత రానుంది.



## భాగ్యం డబుల్ ఫీస్ట్..

టాలీవుడ్ లో మిస్టర్ బచ్చన్ తో ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ బోర్స్. రవితేజ సినిమాతో తెరంగేట్రం చేస్తే కచ్చితంగా ఆమెకు లక్ కలిసి వస్తుందని ఇదివరకు చాలా మంది హీరోయి-న్స్ ప్రూవ్ చేశారు. మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా భాగ్య శ్రీకి మంచి క్రేజ్ వచ్చింది. ఇక ఆ సినిమా తర్వాత విజయ్ దేవరకొండతో కింగ్ డమ్ సినిమా చేసింది అమ్మడు. ఐతే కింగ్ డం రిజల్ట్ తో భాగ్య శ్రీకి మరో షాక్ తగిలినట్టు అయ్యింది. సినిమా మీద ఎన్నో ఆశలు పెట్టుకోగా అది కాస్త నిరాశపరచింది. ఐతే ఫలితాలు ఎలా ఉన్నా కూడా భాగ్య శ్రీకి ఆఫర్లు మాత్రం తగ్గట్లేదు. నవంబర్ లో అమ్మడు ఏకంగా రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తుంది. అందులో ఒక పీరియాడికల్ మూవీ కాగా మరొకటి లవ్ స్టోరీ. దుల్కర్ సల్మాన్ తో భాగ్య శ్రీ బోర్స్ నటించిన కాంతా సినిమా నవంబర్ 14న రిలీజ్ అవుతుంది. 1950 బ్యాక్ డ్రాప్ తో ఈ సినిమా వస్తుంది. సినిమా టీజర్ ఇంప్రెస్ చేయగా దుల్కర్ తో భాగ్య శ్రీ స్క్రీన్ ప్రెజన్స్ ఇంపాక్ట్ చూపించేలా ఉంది. ముఖ్యంగా కాంతా లో భాగ్య శ్రీ లుక్స్ అదిరిపోయాయి. ఈ సినిమా తెలుగు, తమిళ్ భాషల్లో రిలీజ్ కాబోతుంది. ఇక ఈ సినిమాతో పాటుగా నవంబర్ 28న రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో వస్తుంది. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో రామ్, భాగ్య శ్రీ ఇద్దరి జోడీ అదిరిపోయింది. ఈ సినిమాలో రామ్ గర్ల్ ఫ్రెండ్ గా భాగ్య శ్రీ లుక్స్ యూత్ ఆడియన్స్ కి సూపర్ గా నచ్చేశాయి. కాంతా, ఆంధ్రా కింగ్ తాలూకా ఈ రెండు సినిమాలతో భాగ్య శ్రీ బోర్స్ తన సత్తా చాటాలని చూస్తుంది. మిస్టర్ బచ్చన్ మిస్ ఫైర్ అయినా కింగ్ డమ్ తో క్యాష్ చేసుకోలేకపోయినా సరే రాబోతున్న రెండు సినిమాల మీద భాగ్య శ్రీ చాలా హోప్స్ తో ఉంది. కాంతా, ఆంధ్రా కింగ్ తాలూకా రెండు వారాల గ్యాప్ లో రెండు సినిమాలతో అమ్మడు వస్తుంది. మరి ఈ సినిమాలతో అయినా అమ్మడు లక్ తెచ్చుకుంటుందా లేదా అన్నది చూడాలి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**